


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 278 | శనివారం 04 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


































# ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి కృషి చేయండి



**నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్. సుబ్రమణ్యం**

**రూ1.5 కోట్ల తో చిప్పగిరి బ్లాక్ అభివృద్ధి కి చర్యలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

కర్నూలు నంది పత్రిక.......జిల్లాలలో గుర్తించబడిన ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధి కృషి చేయాలని నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఉదయం ఢిల్లీ నీతి ఆయోగ్ కార్యాలయం నుండి నీతి ఆయోగ్ సీఈవో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా సీ.ఈ.వో మాట్లాడుతూ... ఎంపవర్ కమిటీ నిర?యం మేరకు చిప్పగిరి ఆస్పిరేషనల్ బ్లాక్ కు కేటాయించిన 1కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.నిర్దేశించిన కాల వ్యవధిలో చిప్పగిరి మండలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలినిర్దేశించిన కాల వ్యవధిలో చిప్పగిరి మండలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. నీతి ఆయోగ్ ద్వారా చిప్పగిరి ఆస్పిరేషనల్ బ్లాక్ కు రూ.1.50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు..అంగన్వాడీల అభివృద్ధికి రూ.35 లక్షలు , గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా అభివృద్ధి పనులకు రూ.95 లక్షలు, పాఠశాలల అభివృద్ధికి రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కానారేన్స్ లో సిపిఓ భారతి , జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, డీఈవో శామ్యూల్ పాల్, ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, ఐ సి డి ఎస్ పిడి విజయ, ఎల్డిఎం రామచంద్రరావు , డిడి గ్రౌండ్ వాటర్ సన్నన్న, జిల్లా అస్పిరేషనల్ బ్లాక్స్ మండల కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.



# బైచిగేరి గ్రామంలో ఘనంగా అంబా భవాని రథోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన యువ నాయకులు సిద్ధార్థ నాయుడు**



ఆదోని ప్రతినిధి,అక్టోబర్ ,నంది న్యూస్ : దోని మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో వెలిసిన శ్రీ అంబా భవాని మాత రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దసరా పండగ పురస్కరించుకొని గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించడం జరిగింది. సాయంత్రం అమ్మవారి రథోత్సవం గ్రామ ప్రజల మధ్య నిర్వహించారు. ఈ రథోత్సవానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కుమారుడు యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు పాల్గొన్నారు. ముందుగా గ్రామ టిడిపి నాయకులు ధన సింగ్, హనుమాన్ సింగ్, రామ్ సింగ్, భాస్కర్ సింగ్ లు సిద్ధార్థ నాయుడు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సిద్ధార్థ నాయుడు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు పాల్గొని, రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా సిద్ధార్థ నాయుడు మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరినీ కూడా చల్లగా చూడాలని, రైతన్నలను కూడా సుఖ సంతోషాలతో జీవించే విధంగా అమ్మవారు దీవించాలని కోరారు. తనపై నియోజకవర్గంలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు చూపిస్తున్న ప్రేమ అనురాగాలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అహింసనే ఆయుధంగా మలుచుకొని స్వాతంత్రం సంపాదించిన మహనీయుడు గాంధీజీ





## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నంది పత్రిక....అహింసనే ఆయుధంగా మలుచుకుని స్వాతంత్రం సంపాదించిన మహనీయుడు మహాత్మ గాంధీజీ ని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.గురువారం జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తదితరులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా తీసుకొని స్వరాజ్యం సాధించిన గాంధీజీని మనమంతా సూర్తిగా తీసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈర్ష, అసూయ లాంటివి మనసు లో నుండి తీసివేసి సమాజానికి ఉపయోగపడే మంచి పనులు ప్రతి ఒక్కరూ చేస్తే గాంధీజీ సంతోషిస్తారన్నారు.. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ స్వరాజ్య సాధనకు అహింస అనే ఆయుధాన్ని వాడి ప్రపంచానికి దాని ప్రాధాన్యాతను తెలిసేలా చేసిన ధీశాలి మహాత్మా గాంధీ గారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంతాలని సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు.. ఇలాంటి మహనీయులను మనం స్మరించుకోవడం చాలా గర్వకారణమన్నారు...కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వై.రామేశ్వర్ రెడ్డి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కర్నూలు నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**ఎందరో విద్యార్ధులను గురువుగా తీర్చిదిద్దే సత్తా గురువుకే దక్కుతుంది**

**కొత్త టీచర్లను సన్మానం చేసిన ఆంధ్రప్రదేశ్ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**



ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 2, నంది న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరు కూడా మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. మండల పరిధిలోని పెద్ద హరివాణం గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జయంతి అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందరరేగా ముఖ్య అతిథిగా దేవేంద్రప్ప హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డీఎస్సీలో ఎన్నికైన తమ గ్రామానికి చెందిన 9 మంది కొత్త టీచర్లను ఆయన ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా దేవేంద్రప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి దేశానికే గర్వకారణమని, ఒక గురువు వందమంది గురువులను తయారు చేసే సత్తా మాత్రం గురువుకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది కూడా డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే తెలిపారని, కావున మన గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా డీఎస్సీ కి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ ఏడాది కేవలం 9 మందికి మాత్రమే తమ గ్రామంలో గురువుగా అవకాశం వచ్చిందని, నెక్ట్స్ డిఎస్సి లోగా ఈ సంఖ్యను 19 కి చేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, కానీ ప్రతి నిరుద్యోగ కూడా అధైర్పడకుండా ముందుకు పోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శేషి రెడ్డి, గ్రామ సర్పంచ్ రాముడు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పశ్చిమగోదావరి జిల్లాలో 221 గ్రామాల్లో రీ సర్వే పూర్తి మరో 22 గ్రామాల్లో రీ సర్వే చేయడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 03,నంది పత్రిక. అక్టోబర్ 3 నుండి మూడో విడత రీ సర్వే ప్రారంభం.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి . అక్టోబర్ 3 వ తేదీ నుండి మూడో విడత రీ సర్వే జిల్లాలో మొదలుపెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇప్పటివరకు పశ్చిమగోదావరి జిల్లాలో 221 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని, అక్టోబర్ 3 నుండి మరో 22 గ్రామాలలో రీ సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అందరూ సహకరించాలని, రెవిన్యూ సిబ్బంది మీ భూమి ఎప్పుడు సర్వే చేస్తారో ముందుగా మీకు నోటీసు ద్వారా తెలియపరుస్తారని తెలిపారు. మీ భూమిని రీ సర్వే చేసే సమయంలో రైతులు హాజరవ్వాలని అన్నారు. సర్వే పూర్తి అయినా అనంతరం ఏ రైతు భూమి ఎంత ఉందో నోటీసు ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఉంటే స్పష్టమైన సమాచారాన్ని సంబంధిత శాఖల అధికారులకు రైతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.

# రేపుఅక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవాలో పథకాన్ని సీఎం లాంచనంగా ప్రారంభిస్తారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 3,నంది పత్రిక జిల్లాలో అర్హత కలిగిన 8,489 మంది లబ్ధిదారులకు అక్టోబర్ 4న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అక్టోబర్ 4న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించనున్నారని, దీనికి అనుగుణంగా నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు నమూనా చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అర్హత గల 8,489 మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నదన్నారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి రేపు ఉదయం 11.00 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ ఉన్నందున జిల్లాలో నిర్వహించే సమావేశాల వద్ద డిజిటల్ స్క్రీన్స్ ఏర్పాటు చేసి వీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు జిల్లాలోని మంత్రులు, ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్ట ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గూగుల్ మీట్లో నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, రవాణాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్వగ్రామంలో దసరా వేడుకలు.. పాల్గొన్న సీఎం రేవంత్





నాగర్ కర్నూల్ చీఫ్ బ్యూరో, అక్టోబర్ 3 నంది పత్రిక దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ఇవాళ (గురువారం) ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్లో కుటుంబసభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష?తోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు..

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి.



బేతంచెర్ల అక్టోబర్ 3 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణంలోని 6వ కౌన్సిల్ వార్డు ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను గురువారం నాడు బేతంచెర్ల నగర పంచాయతి 6వ వార్డు కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు విజయ రాఘవరావు (రాఘవ రెడ్డి), పోలూరు రామ్ ప్రకాష్ చౌదరి,శేషారెడ్డి హైస్కూల్ దగ్గర 261వ బూత్ ఇంచార్జి దూదేకుల దస్తగిరి,ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు, స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన జిఎస్టి విధానం గురించి వారు ప్రజలతో మాట్లాడుతూసూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్ ద్వారా, వ్యవసాయ పరికరాలు,ఎరువులు, రసాయనాలు,పాలు,ఆహార పదార్థాలు,దుస్తులు, వస్త్రాలు,చర్మం,ఉత్పత్తులు, పేపర్ ,ప్యాకేజింగ్,సేవల రంగం,తదితర వాటిపై 12% శాతం నుండి 5% శాతం వరకు తగ్గించి, పేద ప్రజలను ఆదుకోవడం జరుగు తుందన్నారు.తక్కువ జీఎస్టీ రేటుతో ఎటువంటి వస్తువులు అయినా సామాన్య ప్రజలు కూడా తక్కువ రేట్లతో కొనుగోలు చేసుకోవచ్చునని వారు అన్నారు.ఈ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో షేక్. షేక్షావలితో పాటు 6వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.




మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX






ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 278 | శనివారం 04 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




అభివృద్ధి, విస్తరణకు ప్రతిపాదించిన ఒంగోలులోని శ్రీనివాసథియేటర్ రోడ్డు

ఒంగోలులో కీలక రోడ్ల విస్తరణ

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

80 అడుగులతో ట్రంకురోడ్డు, 60 అడుగులుగా కొత్తపట్నం రోడ్డు

మంగమూరు రోడ్డు 80 నుంచి 100 అడుగులు 4లో

అన్నింటికీ మధ్యలో డివైడర్ ఏర్పాటు

త్రోవగుంట నుంచి శ్రీనివాస ?థియేటర్ వరకు రోడ్డు విస్తరణ, అభివృద్ధి

ఎస్ఎస్ ట్యాంకు-1 వద్ద ఫుడ్ కోర్టు

ఇప్పటికే కార్యాచరణ ప్రారంభం

నిధుల కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు

# ప్రగతి 'దారులు'

## ఏపీ కేబినెట్ భేటీ ప్రారంభం.. 21 అంశాలపై చర్చ




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. ఈ భేటీలో 21 అంశాలపై మంత్రిమండలిలో మాట్లాడనున్నారు. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-2029 అనుబంధ ప్రతిపాదనలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం.జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది కేబినెట్. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు ఆర్థిక సాయం ఇచ్చే ప్రతిపాదనకు ఓకే చెప్పనుంది. కారవాన్ పర్యాటకానికి ఆమోదం తెలపనుంది. అమృత్ పథకం 2.0 పనులపై ఓ నిర?యం తీసుకోనుంది.

అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదించనుంది కేబినెట్. అమరావతితో సహా ఏపీ వ్యాప్తంగా పలు సంస్థలకు భూ కేటాయింపుల ప్రతిపాదనలకు మంత్రివర్గం ఓకే చెప్పనుంది. కుష్టు వ్యాధి పదం తొలగించే చట్టసవరణ ప్రతిపాదనను ఆమోదించనుంది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది.

## 6న స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం

రాష్ట్ర స్థాయిలో స్వఛారేధ్ర అవార్డులను సీఎం చంద్రబాబు విజేతలకు అందజేస్తారని స్వఛ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 'అనంతపురం జిల్లా స్వఛ్ఛ్ జిల్లాగా ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో 69మంది, జిల్లా స్థాయిలో 1,257 మంది... మొత్తంగా 1,326 మంది విజేతలకు బహుమతులు అందజేస్తాం. 3 లక్షల లోపు జనాభా ఉన్న పట్టణాల విభాగంలో గుంటూరు జిల్లాలోని మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి మున్సిపాలిటీలు అగ్రస్థానాల్లో నిలిచాయి. ఈ నెల 6న విజయవాడలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తాం' అని అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



## ఉత్తరాంధ్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయండి: పవన్ కల్యాణ్



ఉత్తరాంధ్ర వరద పరిస్థితిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

అధికారులకు కీలక ఆదేశాలు 4లో

పారిశుద్ధ్య లోపం, తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని సూచన

గ్రామాల్లో క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని స్పష్ట

వరద ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశం

## అరకు కాఫీకి ప్రతిషా'త్మక అవార్డు... జీసీసీకి సీఎం చంద్రబాబు అభినందన



అరకు కాఫీకి ప్రతిష్టాత్మక 'బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్' అవార్డు

సీఎంను కలిసి అవార్డు చూపిన మంత్రి సంధ్యారాణి, జీసీసీ ఎండీ

అరకు కాఫీ గిరిజనుల జీవితాల్లో మార్పు తెచ్చిందన్న ముఖ్యమంత్రి

టాటాతో ఒప్పందం.. త్వరలో ఆర్గానిక్ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి

మాకవరపాలెంలో భారీ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సన్నాహాలు 4లో




ఏడాది కాలంగా డబ్బు ఖర్చులు

రిజర్వేషన్ల మార్పుతో అంతర్మథనంలో రాజకీయ నేతలు

పల్లెల్లో వేడెక్కిన రాజకీయాలు 4లో

స్థానిక ఎన్నికల షెడ్యూల్ రావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా పల్లెల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికల కమిషన్ జిల్లాలో రెండు, మూడో పేజ్‌లో రెండు విడతల్లోనే గ్రామపంచాయతీ ఎన్నికలను, రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీ ఎన్నికలను పూర్తిచేసే దిశగా సర్వం సిద్ధం చేస్తోంది. రిజర్వేషన్లు కలిసి వచ్చిన ఆశావహులు పల్లెల్లో పోటీకి సిద్ధమవుతూ ఓట్లు రాబట్టుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే దాదాపు సంవత్సర కాలంగా తమకు అనుకూలంగానే రిజర్వేషన్లు ఉంటాయని పల్లెల్లో పట్టు సాధించే దిశగా ప్రయత్నాలు చేసిన కొందరు ఆశావహులకు నిరాశలు మిగిలాయి. తమ అనుచరులకు, గ్రామ పెద్దలకు, కుల సంఘాల ఆకట్టుకునే దిశగా డబ్బులు ఖర్చు చేసి రిజర్వేషన్ అనుకూలంగా రాకపోవడంతో ఖంగుతిన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగిన తమ పెద్దరికానికి తగ్గకుండా విరాళాలు ఇచ్చి పరపతి పెంచుకునే ప్రయత్నాలు చేశారు. వినాయక చవితి నుంచి మొదలుకొని గ్రామాల్లో బోనాలు. ఇతర ఉత్సవాలకు భారీగా ఖర్చు చేశారు.

## దామోదర్ రెడ్డి భౌతికకాయానికి రేవంత్ రెడ్డి నివాళి



రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్ రెడ్డి మృతి

జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం భౌతికకాయం 4లో

రేవంత్ రెడ్డితో పాటు పలువురు నాయకుల నివాళులు

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు.

# ప్రగతి 'దారులు'

ఒంగోలు నగరం రూపురేఖలు మారిపోతున్నాయి. ప్రధానంగా రోడ్ల విస్తరణ ప్రారంభమైంది. ఇప్పటికే పలు రహదారుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరికొన్నింటికి రంగం సిద్ధమైంది. ఈసారి ప్రభుత్వపరంగా నిధుల విషయంలో ప్రతికూల పరిస్థితులు ఉండటంతో తొలుత కార్పొరేషన్ పరిధిలో అందుబాటులో ఉన్న నిధులతో కీలకమైన ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ ప్రారంభించారు. అలా ప్రస్తుతం సీవీఎన్ రీడింగ్ రూం, లాయర్‌పేట ప్రకాశం పంతులు విగ్రహం కూడలి, కొత్తపట్నం బస్టాండు సెంటర్ వంటి వాటితోపాటు పలు ఇతర రోడ్లు, కూడళ్ల వద్ద విస్తరణ చేసి సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు. మరికొన్ని ప్రధాన కాలువలను పెద్దవిగా చేసి డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరుస్తున్నారు. ప్రధాన రోడ్ల మధ్య ఉన్న డివైడర్లపై పచ్చదనం, ఇతర ఆహ్లాదకర వాతావరణ చర్యలు చేపట్టారు. ఇప్పుడు మరికొన్ని రహదారుల అభివ ృద్ధిపై ద ృష్టి సారించారు. రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్, నగర విస్తరణ, జనం రద్దీ నేపథ్యంలో ఒంగోలు నగరంలోని పలు రహదారుల విస్తరణ, అభివ ృద్ధిపై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ద ృష్టి సారించారు. అవకాశం ఉన్న మేర ప్రజలకు ఆహ్లాద వాతావరణంతోపాటు నగర సుందరీకరణ, పచ్చదనం పెంపు తదితరాలకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ప్రధానంగా నగరంలో తీవ్ర రద్దీ పరిస్థితి ఉంటూ వన్‌వే పెట్టినా రాకపోకలు సజావుగా సాగే అవకాశం లేని ట్రంకురోడ్డు, కొత్తపట్నం రోడ్డు విస్తరణపై ద ృష్టి సారించారు. ట్రంకురోడ్డు ప్రస్తుతం 40 అడుగులు ఉండగా దానిని కనీసం 80 అడుగుల వెడల్పు లక్ష్యంగా చర్యలు ప్రారంభించారు. తొలుత ఒకేసారి వంద అడుగులకు విస్తరణ చేయాలని భావించినా వ్యాపారుల నుంచి వచ్చిన వినతులు, వారి సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని 80 అడుగులకే పరిమితం చేయాలన్న నిర?యానికి వచ్చినట్లు సమాచారం. దాని వల్ల దుకాణాలు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయంగా పాత మార్కెట్ వద్ద పీపీపీ పద్ధతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి షాపుల కేటాయింపు లేదా టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. దీనికి ఎక్కువ మంది వ్యాపారులు అంగీకరించినట్లు సమాచారం. కొందరు కోర్టును ఆశ్రయించడంతో అలాంటి వారి విషయంలో చట్టప్రకారం వ్యవహరించే యోచనలో ఎమ్మెల్యే, మునిసి పల్ పాలకవర్గం ఉన్నట్లు తెలుస్తోంది. మరో వన్‌వే అయిన కొత్తపట్నం బస్టాండ్ రోడ్డును 60 అడుగుల మేర విస్తరించే యోచన చేస్తున్నారు. వివిధ వర్గాల వారితో సంప్రదింపులు, కార్పొరేషన్ పరంగా తీసుకోవాల్సిన చర్యలు కొలిక్కి వచ్చాయి. మరోవైపు నగరంలోని మంగమూరు రోడ్డు, శ్రీనివాస ?థియేటర్ రోడ్డుల భారీ విస్తరణ, అభివ ృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. లాయర్‌పేట ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నుంచి ప్రారంభమయ్యే మంగమూరు రోడ్డు బైపాస్‌కు ఇరువైపులా దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర పూర్తిగా రద్దీగా మారింది. అలా ఓపీఎస్ వరకు భారీ నిర్మాణాలు ఉన్నాయి. అక్కడి నుంచి పశ్చిమం వైపు మరో మూడు కి.మీ మేర కూడా నివాసిత ప్రాంతంగా అభివ ృద్ధి చెందింది. పెద్దసంఖ్యలో నివాసాలు పెరగడం, ప్రత్యేకించి అపార్ట్‌మెంట్లు భారీగా ఉండటంతో స్కూళ్లు, కాలేజీలు పెరిగిపోయాయి. ఎగువన కొండపి ప్రాంతం నుంచి కూడా ఈ రోడ్డుపై రాకపోకలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగమూరు రోడ్డు అభివ ృద్ధి అవసరం అధికంగా ఉంది. దీంతో ఈ రోడ్డుపై ద ృష్టిసారించిన ఎమ్మెల్యే జనార్దన్ ఇప్పటికే రోడ్డు పక్కన భారీ నిర్మాణాలు ఉన్న ఓపీఎస్ వరకు 80 అడుగులుగా అక్కడి నుంచి పైన 100 అడుగుల రోడ్డు విస్తరించడంతోపాటు మధ్యలో డివైడర్లు లైటింగ్ ఇరువైపులా కాలువల నిర్మాణం ప్రతిపాదించారు. ఇందుకోసం రూ.24కోట్లు అవసరమని అంచనా.

**కీలక ప్రత్యామ్నాయ మార్గంపై ద ృష్టి** మరో ప్రధానమైనదిగా ఉన్న నగరంలోని పాత మార్కెట్ ఎదురు సెయింట్ థెరిస్సా స్కూలు నుంచి శ్రీనివాస థియేటర్ మీదుగా నగరంలోని పలు పేదల కాలనీలను కలుపుతూ ముక్తినూతలపాడు వెళ్లే రోడ్డును కూడా 100 అడుగుల వెడల్పు, అభివ ృద్ధికి ప్రతిపాదించారు. ముక్తినూతలపాడు నుంచి త్రోవగుంట ఎన్టీఆర్ విగ్రహం వరకూ దీన్ని పొడిగించనున్నారు. తద్వారా ఒంగోలు రూరల్ మండలలోని కరవది వైపు గ్రామాల నుంచి వచ్చేవారు బైపాస్‌కు వెళ్లే పనిలేకుండా నగరంలోకి నేరుగా వచ్చేందుకు వీలు కూడా కలుగుతుంది. ఆ రోడ్డులో భాగంగా ముదిగొండి వాగుపై కల్వర్టు, పోతురాజు కాలువపై కొత్త వంతెన కూడా నిర్మించనున్నారు. సుమారు రూ.24 కోట్లు అవసరంగా అంచనా వేశారు.

**ఆహ్లాదం కోసం సరికొత్తగా..**

నగరంలో ఆహ్లాదం, పచ్చదనంలో భాగంగా ఐదు వేల మొక్కలు నాటాలని నిర?యించి దాని అమలుకు చర్యలు ప్రారంభించారు. ఒకటో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద భారీ ఫుడ్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఆ ట్యాంకు పశ్చిమ, దక్షిణంవైపు దాదాపు రూ.4.5 కోట్ల వ్యయంతో ఆహ్లాదకరంగా

పార్కులు, పిల్లలకు క్రీడా స్థలం, జిమ్ సెంటర్లతోపాటు వీధి వ్యాపార కేంద్రం (ఫుడ్ కోర్టు)గా ప్రత్యేకించి తినే ఆహార పదార్థాల దుకాణాలు ఏర్పాటుకు ప్రతిపాదించారు. తద్వారా నగర ప్రజలు కొన్ని గంటలపాటు అక్కడ ఆహ్లాదకరంగా గడిపేలా దీనిని ప్రతిపాదిస్తున్నారు. ఆయా పనులకు సంబంధించి నిధుల కోసం ఒకవైపు ప్రభుత్వంతో సంప్రదిస్తూనే మరోవైపు కార్పొరేషన్‌లో అందుబాటులో ఉండే నిధులతో దశల వారీగా అన్నింటినీ పూర్తిచేయనున్నట్లు ఎమ్మెల్యే జనార్దన్ చెప్పారు.

# తారుమారైన ఆశలు..

సర్పంచ్ పదవులే కాకుండా జడ్పీటీసీ, ఎంపీపీ పదవులు కూడా రిజర్వేషన్లు అనుకూలంగా లేకపోవడంతో దూరం కావలసి రావడంతో నిరాశ చెందారు. రిజర్వేషన్ల తారుమారుతో పండుగ వేళ కూడా బాధతో గడిపారు. కొంతమంది ఆశావహులకు కొద్దిగా మార్పుతో రిజర్వేషన్ అనుకూలంగా ఉండడంతో భార్య, కోడలు, కూతుర్లను బరిలో నిలిపే ప్రయత్నంలో ఉన్నారు. జిల్లాలోని 260 గ్రామసర్పంచ్‌లు స్థానాలకు 2268 వార్డులు, 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీల ఎన్నికల కోసం అక్టోబరు 9న నోటిఫికేషన్ జారీ చేస్తారు. జిల్లాలోని 260 గ్రామ సర్పంచ్‌ల్లో 140 స్థానాలు జనరల్ కాగా, 120 మహిళలకు కేటాయించారు. వందశాతం ఎస్టీలు ఉన్న 26 పంచాయతీలు వారికే రిజర్వు చేశారు ఇతర సర్పంచ్ స్థానాల్లో 76 జనరల్ స్థానాల్లో మహిళలకు 35 కాగా, 41 జనరల్‌కు కేటాయించారు. 26 గిరిజనులకు రిజర్వ్ చేయగా ఆ స్థానాల్లో 12 మహిళలకు, 14 జనరల్ ఉన్నాయి. మరో4 రిజర్వ్ స్థానాల్లో 2 మహిళలకు, 2 జనరల్‌కు కేటాయించారు. ఎస్సీలకు 53 కేటాయించగా 31 జనరల్, 31 మహిళలకు ఉన్నాయి. బీసీలకు 55 కేటాయించగా మహిళలకు 29, జనరల్‌కు 55 ఉన్నాయి. 2268 వార్డుల్లో మహిళలకు 966 వార్డులు, 1302 జనరల్ వార్డులు ఉన్నాయి. వంద శాతం ఎస్టీలు ఉన్న 176 వార్డులు వారికే రిజర్వు చేశారు. ఇందులో 88 మహిళలు, 88 జనరల్‌కు కేటాయించారు. ఇతర ఎస్టీ వార్డులు 53 ఉండగా 20 హహిళలకు, 33 జనరల్, ఎస్సీలకు 443 కేటాయించగా 261 జనరల్, 182 మహిళలకు ఉన్నాయి. బీసీలకు 908 కేటాయంచగా మహిళలకు 388, జనరల్‌కు 520 ఉన్నాయి. జనరల్ వార్డులు 688 ఉండగా మహిళలకు 287, జనరల్ 401 వార్డులు కేటాయించారు. జడ్పీటీసీల స్థానాలు 12 ఉండగా ఎస్టీలకు ఒకటి, ఎస్సీలకు మూడు కేటాయించగా ఒకటి మహిళ, రెండు జనరల్ ఉన్నాయి. బీసీలకు ఐదు కేటాయించగా రెండు మహిళలకు, మూడు జనరల్, మూడు జనరల్ ఉండగా ఒకటి మహిళలకు, రెండు జనరల్ స్థానాలుగా ఉన్నాయి. జిల్లా గ్రామీణ ఓటర్లు 3లక్షల 53వేల 351మంది ఉన్నారు. ఇందులో పురుషులు 170772 మంది, మహిళలు 182559 మంది ఉన్నారు.

**పట్టు కోల్పోకుండా...** గ్రామాల్లో పట్టు కోల్పోకుండా రిజర్వేషన్లు కలిసి రాకపోయినా తమ అనుచరులను రంగంలోకి దింపే ప్రయత్నం చేస్తున్నారు. రిజర్వేషన్ల మార్పులతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనూహ్యంగా కొత్త పేర్లు తెరపైకి వస్తున్నాయి. రిజర్వేషన్ల తారుమారైనా కోల్పోయిన స్థానంలో తమకు సంబంధించిన వారిని గెలిపించుకొని తమ ప్రాబల్యాన్ని చాటుకునే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతో కొత్తవారికి అవకాశాలు వస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు అభ్యర్థులను ఎంపిక చేసే దిశగా కార్యచరణను మొదలుపెట్టారు. దీంతో ఆశావహులు పార్టీల మద్దతు కోసం పెద్దల చుట్టూ తిరుగుతున్నారు.

# బల్దియాలో అవినీతిపై చర్యలేవీ?

**- రెండేళ్లుగా కొనసాగుతున్న విచారణ**

**- లక్షల ప్రజాధనం దుర్వినియోగం**

**- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**



రెండేళ్ల క్రితం నగర సుందరీకరణలో భాగంగా నగరంలోని పలు ముఖ్యకూడళ్లలో చేపట్టిన జంక్షన్ల బ్యూటిఫికేషన్ పనుల్లో భారీగా అవినీతి జరిగిందనే విమర్శలు వెల్లువెత్తాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనుల్లో కూడా లక్షలాది రూపాయలను స్వాహా చేశారని పలువురు కమిషనర్ మొదలుకొని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ముఖ్యమంత్రికి, విజిలెన్సు, ఇతర దర్యాప్తు సంస్థలకు మాజీ కార్పొరేటర్లతోపాటు నగరపౌరులు ఫిర్యాదు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం స్మార్ట్‌సిటీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ పట్టణ ప్రగతి నిధులతో వందల కోట్ల రూపాయలతో నగరపాలక సంస్థ పరిధిలో జంక్షన్లు, పార్కులు, ఓపెన్ జిమ్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, రోడ్లు, డ్రైనేజీలు, వరద మురుగునీటి కాలువ లు, కల్వర్టుల నిర్మాణాలను చేపట్టారు. తెలంగాణచౌక్‌లోని ఇందిరాచౌక్ జంక్షన్‌ను దాదాపు కోటి రూపాయలకుపైగానే వెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ జంక్షన్‌కు సంబం ధించి ఇప్పటికే 90 లక్షలకుపైబడి బిల్లులు కూడా చెల్లించినట్లు తెలిసింది. ఇంకా మిగిలిన బిల్లుల కోసం కాంట్రాక్టర్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఒక్క ఈ జంక్షన్‌కు కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు బిల్లులు రికార్డు చేశారని, దీనిలో భారీగా అవకతవకలుజరిగాయని పిర్యాదు చేశారు. దీనిపై విజిలెన్సు, క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పాటు, మున్సిపల్ అధికారులు కూడా విచారణ జరిపినట్లు తెలిసింది. అయితే రెండేళ్లకే జంక్షన్ నిర్వహణ సరిగా లేక కోటి రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.అలాగే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ముందు జంక్షన్, కాపువాడ జంక్షన్, తీగెలవంతెన సమీపంలోని బైపాస్ జంక్షన్‌ల బ్యూటిఫికేషన్‌కు లక్షల్లోనే వెచ్చించారు. జంక్షన్ల నిర్వహణ పూర్తిగా గాలికి వదిలివేశారు. జంక్షన్‌ల సుందరీకరణ ఖర్చుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 20 నుంచి 25 లక్షలలోపు అయ్యే జంక్షన్లకు ఎక్కువ బిల్లులు రికార్డు చేసి ప్రజాధనం దండు కున్నారని విమర్శిస్తున్నారు. తాజాగా పద్మనగర్ జంక్షన్ బ్యూటిఫికేషన్‌తోపాటు వర్షపు నీరు నిలువకుండా మురుగునీటి కాలువ నిర్మాణానికి సుమారు 50 లక్షల మేరకు అంచనా వేసి పనులు చేపట్టాలని నిర?యించడం కూడా విమర్శలతో పాటు వివాదస్పదంగా మారాయి. ఇదిలా ఉంటే కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 5 కోట్ల 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టారు. మార్కెట్ నిర్మాణ సమయంలో అక్కడ ఎలాంటి రాక్ (రాయి) లేకున్నా రాక్ కటింగ్ పేరుతో బిల్లు రికార్డు చేశారని, పనుల్లో నాణ్యత లోపించిందని, భారీ అంచనాలతో బిల్లులు రికార్డు చేసి కాంట్రాక్టర్లతో ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కయ్యారని ఇద్దరు ముగ్గురు మాజీ కార్పొరేటర్లు వాటిపై చర్య తీసుకోవాలంటూ ఇప్పటికీ ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. దీనిపై విచారణ జరిపిన అధి కారులు విచారణ వివరాలను వెల్లడించకుండా ఒక ఏఈని బాధ్యుడిని చేస్తూ చేతులు దులుపుకున్నారనే విమర్శలున్నాయి. దీనికి సంబంధించిన ఎంబి రికార్డులను కూడా మాయం చేశారని, దీనిపై కూడా విచారణ జరుపాలని పలువురు ఫిర్యాదు చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని జంక్షన్లు, మార్కెట్లు, పార్కులు, ఓపెన్ జిమ్స్‌లో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కొనసాగు తున్నందున విచారణ జరిపించి చర్యలు తీసుకుంటారని భావించారు. అయితే పాలకవర్గం పదవీకాలం ముగిసి తొమ్మిది నెలలు అవుతున్నా, ప్రత్యేక అధికారిగా కలెక్టర్, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతున్నా లక్షలాది రూపాయల అవినీతి ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందన లేకపోవడం అధికారుల తీరుపై విమర్శలు వస్తున్నాయి.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అవినీతి ఆరోపణ ఫిర్యాదుల విచారణను వేగవంతం చేసి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని, అవి నీతి ఫిర్యాదులు ఉన్న పనులకు సంబంధించిన బిల్లులను చెల్లింపులు చేయకుండా పెం డింగ్‌లో పెట్టి, ఒకవేళ ఎక్కువ బిల్లులు తీసుకున్నట్లు రుజువైతే సంబంధిత కాంట్రాక్టర్ నుంచి ఆ మొత్తాలను చట్టప్రకారంగా రికవరీ చేయడంతో పాటు చర్యలు తీసుకోవాలని నగర ప్రజ లు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తరాంధ్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయండి: పవన్ కల్యాణ్

ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్న నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా, సురక్షిత మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, రక్షిత మంచినీటి సరఫరా (ఆర్.డబ్ల్యూ.ఎస్.) శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్రలో తుపాను ప్రభావంతో నెలకొన్న పరిస్థితులను అధికారులు ఆయనకు వివరించారు. ఒడిశా నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో వంశధార, నాగావళి నదులు ఉప్పొంగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా శ్రీకాకుళంలోని గొట్టా బ్యారేజీతో పాటు, వంశధార ప్రాజెక్టులోకి అంచనాలకు మించి వరద నీరు వచ్చి చేరుతోందని అధికారులు పవన్ కల్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ సమాచారం అందుకున్న పవన్, సహాయక చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. "వరద ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలి" అని ఆయన నిర్దేశించారు. వరద తగ్గిన తర్వాత పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉంటాయని, దీనిపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైతే సమీప జిల్లాల నుంచి పారిశుద్ధ్య సిబ్బందిని తరలించి, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులపై ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో క్లోరిన్ కలిపిన సురక్షిత తాగునీటిని అందించాలని ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే ముంపునకు గురయ్యే గ్రామాల్లోని ప్రజలను జిల్లా యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించిందని అధికారులు సమావేశంలో వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు తన కార్యాలయానికి నివేదికలు పంపాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

## అరకు కాఫీకి ప్రతిష్ఠా'త్మక అవార్డు... జీసీసీకి సీఎం చంద్రబాబు అభినందన

అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించుకున్న గిరిజన సహకార సంస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. అరకు వ్యాలీకి కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్సఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. సీఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి, ఎండీ కల్పన కుమారి నేడు సచివాలయంలో కలిశారు. ఈ సందరరేగా బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని సీఎం పరిశీలించారు. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా మారిందని ఈ సందరరేగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వఛతే, సువానలతో పాటు... ప్రత్యేక రుచిని కలిగి ఉందన్నారు. ఈ విశిష్టత కారణంగా అరకు కాఫీకి మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని సీఎం చెప్పారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇటీవల జీసీసీ-టాటా కన్స్యూమర్ ప్రొడెక్ట్స్ లిమిటెడ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో దేశంలో తొలిసారిగా ఆర్గానిక్ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి కానుందని మంత్రి సంధ్యారాణి సీఎంకు వివరించారు. నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తిగా బీన్ టు కప్ మోడల్ అభివ ృద్ధి కానుందని... తద్వారా అరకు కాఫీకి మరింత మార్కెట్ వస్తుందని మంత్రి సంధ్యారాణి వివరించారు.

## దామోదర్ రెడ్డి భౌతికకాయానికి రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం దామోదర్ రెడ్డి మ ృతి చెందారు. ఈరోజు ప్రజల సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. రేవంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు నివాళు లర్పించారు.దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా నివాళులర్పించారు. కోదండరెడ్డి మాట్లాడుతూ, దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టామని అన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఆయనకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, కోలుకుని తిరిగి పార్టీలో క్రియాశీలకంగా ఉంటారని తాము భావించామని అన్నారు. ఆయన మ ృతి నల్గొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు.

## మహాత్ముడి ఆశయాలు కొనసాగిద్దాం




జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీ స్ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతి, స్వాతంత్ర్య సమరయోధుడు భారత రెండో ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి 121వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి చిత్రపటాల కు ఎస్పీ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతిపిత మహాత్మాగాంధీ తన సిద్ధాంతైన సత్యం, అహింసాతో దేనినైనా సాధించవచ్చు అని నమ్మిన వ్యక్తి అని, సత్యాన్ని, అ హింసను పాటించడంలో ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరు క ృషి చేయాలన్నారు. అలాగే లాల్ బహుదూర్‌శాస్త్రి జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలచ్చి దేశానికి సైనికుల, రైతుల గొ ప్పతనాన్ని తెలియజేసిన వ్యక్తి అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతీ యువత క ృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.


## చింతలపేటలో ఎమ్మెల్యే బండ్ల నివాళి

శాంతియుత సహజీవనం, దేశ సమగ్రత, సమై క్యతలే లక్ష్యంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే క ృష?మోహన్ రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరిం చుకుని గురువారం పట్టణంలోని చింతలపేటలో గల దివంగత బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే పూ లమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సాయిశ్యా మ్ రెడ్డి, నరహరి శ్రీనివాసులు ఉన్నారు.

## వణికిన ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, అనంతగిరి, పార్వతీపురం, విజయనగరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలో కుండపోత వానలు, ఈదురు గాలులు బీభత్సం స ృష్టించాయి. వాయుగుండం కారణంగా విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో గురువారం ఎడతెరిపిలేని వర్షానికి జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఈదురుగాలులకు విద్యుత్ తీగపడి విశాఖలో ఒకరు, గోడలు కూలి సిక్కోలు జిల్లాలో ఇద్దరు, మన్యం జిల్లాలో ఒకరు.. మొత్తం నలుగురు మ ృతి చెందారు. సిక్కోలు జిల్లాకు సంబంధించి.. ఎగువన ఒడిశాలోనూ భారీవర్షాలు కురవడంతో ఆ వరద కూడా జిల్లాను ముంచెత్తింది

# రాజకీయాల్లో సంచలనం సృష్టించబోతున్న బిజెపి.



## స్థానిక సంస్థల్లో సత్తా చాటనున్న కమలం. సేవా, పఖ్వాడ్ తో జిల్లా వ్యాప్తంగా బలోపేతం. సేవా కార్యక్రమాలతో అందరి దృష్టి ఆకర్షించిన జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు. ప్రధాని మోదీ అభివృద్ధి గడప,గడపకు.

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 03. (నంది పత్రిక**):దేశవ్యాప్తంగా రాజకీయాల్లో బిజెపి సంచలనం సృష్టించబోతోంది.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలు దేశ,రాష్ట్ర రాజకీయాలు మారబోతున్నాయి.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో కమలదలం సంచనలం సృష్టించడానికి సిద్ధం అయింది.స్థానిక సంస్థల్లో సత్తా చాటడానికి రంగం సిద్ధం చేసుకుంది.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా గత 16 రోజులు చేసిన సేవలు ప్రజలను ఆకట్టుకుంది.రాజకీయాల్లో నాయకులు ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి అధిష్టానం చెప్పిన పనులు తూ, తూ మంత్రంగా చేసి చేతులు దులుపుకునేవారు.సేవచేయాలనే తలంపు ఒక్క బిజెపి పార్టీలో నే అన్న నిజం ప్రజలు గుర్తించేవిధంగా కమలదలం నిబద్ధతతో చేసిన పనిని హర్షిస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పఖ్వాడ్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.పర్యావరణ పరిరక్షణ, శుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి నాయకులు,కార్యకర్తల్లో జోష్ నింపుతూ సేవా కార్యక్రమాల్లో విజయం సాధించారు.ప్రధానంగా దేవాలయాల్లో అభిరుచి మధు స్వయంగా చీపురు పట్టి దేవాలయ పరిసరాల్లో చీపురుతో కసువు ఊడ్చి,నీళ్ళు చల్లి,ఆలయం గోడలు,గోపురాలు సుబ్రతా కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి అన్నదానం చేశారు.మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.జిల్లాలో పర్యటించిన అన్ని ప్రాంతాల్లో ఒకరి ప్రాణం నిలపడానికి మరొకరు రక్తదానం చేస్తే ప్రాణాలు నిలబెట్టినవరమని గ్రహించి ముందుగా అభిరుచి మధు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలవడంతో కార్యకర్తలు,ప్రజలు స్వఛ్ఛందంగా రక్తదానం లో పాల్గొన్నారు.గో శాలలో ఉన్న గో మాతల ను నీటితో స్నానం చేయించి, పేడ,చెత్తా చెదారం తొలగించారు.చెంచులు అధికంగా జీవించే ప్రదేశాల్లో పర్యటించిన సమయంలో భారీ వర్షం పడుతున్న అక్కడ సరైన వసతులు,కాల్వలు,చెత్తాచెదారం అధికంగా ఉండడంతో వర్షాన్ని లెక్కచేయకుండా ఆయన వెంట వచ్చిన వాడితో కలిసి శ్రమదానం చేయడంతో గ్రామస్తులు సైతం ఆయనతో చేతులు కలిపారు.ప్రజల జీవనాధారణానికి వాతావరణం,గాలి ముఖ్యం కావడంతో అమ్మ పేరిట జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటారు.దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ రూపంలో ప్రజలకు అందించిన పెద్ద పండుగ ను ప్రజలందరికీ తెలిసేవిధంగా గడప,గడపకు వెళ్ళి జీఎస్టీ తగ్గించడం వల్ల నిత్యవసర వస్తువులు తగ్గుదలకు వివరించారు.ప్రతి పేదవారికి జీఎస్టీ తగ్గించడం వల్ల దాదాపు 2 వేలు ఆదావుతున్న విషయాన్ని తెలియజేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఇండియా వైపు చూసే విధంగా ప్రధాని తీసుకునే నిర?యాలు ప్రజలందరూ హర్షిస్తున్నారు.ఆపరేషన్ సిందూర్ తో అన్ని దేశాలు ఇండియా వైపు చేసేవిధంగా చేశారన్నారు.అగ్రరాజ్యం అమెరికా భారత్ పై వేసిన భారీ సుంకాలకు ఆదరక,బెదరక భారతీయుల ఆనందమే నా ఆనందం అని క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ప్రజల శ్రేయస్సే ముఖ్యమని అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ చాలా వెనుకబడ్డ శృతిలో ఆపదారేదవుడిలా అభిరుచి మధు పార్టీలో కన్వీనర్గా బాధ్యతలు చేపట్టడంతో బిజెపి పార్టీ అంచెలంచెలుగా బలోపేతం చేస్తూ వచ్చారు.పట్టణ,గ్రామీణ స్థాయిలో ఎన్నికల ముందు ఊరూరా తిరుగుతూ అలుపెరగని యోధుడిలా ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ వచ్చారు.ప్రజలకు ,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ముందుకు నడిచారు.అభిరుచి మధు చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు గా అభిరుచి మధు కు పగ్గాలు ఇచ్చింది.పార్టీ తనపై పెట్టిన భారీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అప్పట్లో రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి నంద్యాల లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి సత్తా చాటుకున్నారు.ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షులుగా పి.వి. ఎన్.మాధవ్ పదవి చేపట్టడంతో రాయలసీమలో బీజేపీ పార్టీ పట్టు సాధించేందుకు ఆయన మొదటగా నంద్యాలలో ర్యాలీ,కార్యకర్తల్లో జోష్ నింపుతూ స్థానిక సంస్థల్లో కూటమి ఒప్పందం ప్రకారం వచ్చే సైట్లలో నిలబడ్డ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.కూటమి ఒప్పందం ప్రకారం నంద్యాలలో బిజెపి కి నేతలు సహకరించకపోయినా అధిష్టానం అండదండలతో పార్టీకి గుర్తింపు తెచ్చేదిశగా అభిరుచి మధు పావులు కదుపుతున్నారు.జిల్లా వ్యాప్తంగా బూతు కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో బిజెపి జెండా కనపడే విధంగా చేశారు.రాజకీయాల్లో పెను సంచలనానికి నాందిగా అభిరుచి మధు చాప కింద నీరులా రోజు,రోజుకు పార్టీని బలోపేతం చేయడంతో కొందరు నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి కేటాయించిన అభ్యర్థులను గెలిపించుకునే ధ్యేయంగా రాజకీయం చేయడంలో దిట్ట అనిపించుకున్నారు.దేశ వ్యాప్తంగా బిజెపి పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరగడం పార్టీలో పనిచేస్తున్నవారికి కలిసివస్తుంది.దేశంలో బిజెపి పార్టీ అధికారంలో మరో 20 ఏళ్లు ఉంటే ప్రపంచదేశాల మాదిరిగా అభివృద్ధి చెందుతుంది.

# భోదనా నైపుణ్యాలతో నవ సమాజం నిర్మించండి.

## -వెబెక్స్ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్



**కర్నూలు నంది పత్రిక....** మెగా డీఎస్సీ -2025 ఎంపికైన ఉపాధ్యాయుల ఇండక్షన్ ట్రైనింగ్ శుక్రవారం నన్నూరు సమీపంలోని రాఘవేంద్ర బీఈడీ కాలేజీలో ప్రారంభమైంది. ఎంపికైన ఉపాధ్యాయులందరితో వెబెక్స్ ద్వారా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్, విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు శ్రీనివాసులు ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు మాట్లాడారు. బోధన నైపుణ్యాలతో విద్యను అందించాలని, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలను బోధించి నవ సమాజాన్ని నిర్మించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని మన కర్తవ్యం అక్షరాస్యులుగా మార్చడమొక్కటే కాదని, చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు మన ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్నారు. మన పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా తీర్చిదిద్దాల్సిన మనందరి మీద అవసరం ఉందన్నారు. వెబెక్స్ సమావేశం అనంతరం జిల్లా విద్యాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్ రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో మన జిల్లా పోస్టులు మంజూరయ్యాయని ఉన్నతాధికారుల ఆదేశాలతో దాదాపు అన్ని పోస్టులు నియామకాలు చేయగలిగామని ఇక తక్షణ కర్తవ్యం విద్యారంగంలో మన జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా రిసోర్స్ పర్సన్స్ జాగ్రత్తగా నోట్ చేసుకొని ఆచరణాత్మక కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా వ్యాప్తంగా మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.
యస్.శ్యామ్యూల్ పాల్, జిల్లా విద్యాధికారి, కర్నూలు



# ఎంఎస్ఎంఇ, చేనేత, హస్తకళల ఉత్పత్తులకు జిఎస్టి తగ్గింపుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 3 నంది పత్రిక** సూపర్ జిఎస్టి....సూపర్ సేవింగ్స్ రెండవ వారం ప్రచార కార్యక్రమం అమలులో భాగంగా భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ, చేనేత, హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శనను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన టేకు చెక్కతో తయారుచేసిన ఎడ్ల బండి, నాగలి, వివిధ దేవత మూర్తులు, చేనేత వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, ప్యాకింగ్ మెటీరియల్ తదితర ఉత్పత్తులను పరిశీలించి జీఎస్టీ తగ్గింపునకు ముందు ప్రస్తుత ధర సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు జిఎస్టి తగ్గింపు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రెండవ వారం అక్టోబర్ మూడు, నాలుగు తేదీల్లో జిల్లా అంతటా ఎంఎస్ఎంఈ, చేనేత, హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శనలను ఏర్పాటుచేసి అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు కుటుంబానికి సుమారు నెలకు 2,500 నుండి 5 వేల వరకు ఆదా అవ్వడంతో పాటు వ్యాపారాలు కూడా పెరుగుతాయి అన్నారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్టి తగ్గింపు ద్వారా చేనేత వస్త్రాలు చౌకగా లభిస్తాయన్నారు. చేనేత ఉత్పత్తిదారులకు పన్ను భారం తగ్గుతుంది అన్నారు. హస్త కళలకు సంబంధించిన వస్తువులపై జిఎస్టి ఐదు శాతానికి తగ్గడం వల్ల ఉత్పత్తులు చౌకగా లభిస్తాయన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు చెందిన ఉత్పత్తులు, చేనేత, హస్త కళలకు సంబంధించిన వస్తువుల ధరల తగ్గుదలపై ప్రజలకు తెలియజేసేందుకు మండల, గ్రామస్థాయిలో కూడా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ , జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు, ఎల్డిఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వి.కేదారేశ్వరరావు, కార్పెంటర్లు, వడ్రంగి అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు గుర్తింపు కు గాను

## ప్రెస్ క్లబ్ కార్యాలయం కు 12 కుర్చీలు విరాళం




**కర్నూలు నంది పత్రిక .....** ప్రజా గళం వినిపించేందుకు ప్రెస్ క్లబ్ కార్యాలయం ఎంతో అవసరమని డాక్యుమెంటర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చందు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ప్రెస్ క్లబ్ కార్యాలయముకు వచ్చి 12 కుర్చీలను అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన అధ్యక్షులు సత్యనారాయణ గుప్తకు ఎంతో రుణపడి ఉన్నామని ఆయన తెలిపారు. కర్నూలు నగరంలో ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు వివిధ వర్గాల వారు తమ సమస్యను ప్రభుత్వానికి చెప్పుకునేందుకు వేదిక లేకపోవడం బాధాకర విషయం అన్నారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి వేదిక లేకపోవడం కొరతగా ఏర్పడిందన్నారు . సంకల్పం మంచిది కావడంతో గుప్తా ఆధ్వర్యంలో ప్రెస్క్లబ్ ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. కర్నూల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసినట్టు సోషల్ మీడియా ద్వారా గతంలో విన్నామని కానీ కార్యాలయం ఏర్పాటు కు ఈనాడు పునాది పడిందన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యాలయం కు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు దాతలు ముందుకు రావడం ముఖ్యంగా స్వఛ్ఛందంగా రావడం అభినందనీయమన్నారు. ఎన్ని అవంతరాలు వచ్చినా ఇబ్బందులు ఉన్న లక్ష్యం నెరవేరేందుకు త్వరలో మంచి రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఎంతో అవసరమని, దీనిపై ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం (పంపించడం) జరిగిందన్నారు. ప్రెస్ క్లబ్ కావాల్సిన అన్ని అంగులను ఏర్పాటు చేసుకొని కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు .జిల్లా యంత్రాంగం కూడా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కర్నూల్ జిల్లాకు ఒక చరిత్ర ఉందని, నీతివంతులైన నాయకులు దామోదరం సంజీవయ్య కోట్ల విజయభాస్కర్ రెడ్డి లాంటి నేతలు జన్మించిన ఈ జిల్లాలో కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేకపోవడం బాధాకర విషయం అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కరణ్ పాత్రికేయుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్నుల తగ్గింపుతో రైతులకు ప్రయోజనం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**జీఎస్టీ పన్నుల తగ్గింపులో భాగంగా ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాల ధరలు తగ్గడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు జీఎస్టీ పన్నుల తగ్గింపు పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్లు, వ్యవసాయ ఉపకరణాలపై జీఎస్టీ పన్నుల తగ్గింపుపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు ప్రయోజనం కల్గించే విధంగా జీఎస్టీ పన్నుల తగ్గింపు జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రజలకు జీఎస్టీ పన్నుల తగ్గింపుపై అవగాహన కల్పిస్తున్నారు. నిత్యావసర సరుకులతో పాటు వ్యవసాయ పరికరాలు, కార్లు, బైక్, ట్రాక్టర్ ల మీద కూడా జీఎస్టీ పన్నులు తగ్గాయన్నారు..దుకాణదారులు పాత రేట్లకు అమ్మితే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.. నిత్యావసర సరుకులకు సంబంధించి జీఎస్టీ పన్ను తగ్గించడంతో ప్రతి నెల కుటుంబానికి 1000 రూపాయలు ఆదా అవుతుందన్నారు.. షాపింగ్ కి వెళ్ళిన సమయంలో వస్తువులు పాత రేట్లకు అమ్ముతున్నారా? కొత్త రేట్లకు అమ్ముతున్నారా? అనే విషయాన్ని పరిశీలించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.. హెల్త్ ఇన్సూరెన్స్ మీద కూడా జీఎస్టీ పన్ను తగ్గించారని కాబట్టి ప్రజలందరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు... రైతులు వారి పొలాలలో మొత్తం ఒకటే పంట వేయకుండా వేరువేరు పంటలు వెయ్యాలని కలెక్టర్ రైతులకు సూచించారు... ఈ సందర్భగా రైతులు పంట మార్పిడి చేసుకోవాలని, ఒకటే పంట వేయకుండా రెండు,మూడు రకాల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పురుగుమందులు ఎక్కువగా వాడకుండా సహజ వ్యవసాయం చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. లైవ్ స్టాక్ మిషన్ కింద లోన్లు తీసుకొని పాడి పశువులను పెంచుకొని ఆదాయం మరింత పెంచుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. జిల్లాలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, పిల్లలను చదివించాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు.. బ్రిడ్జి నిర్మించాలని, డ్రెయిన్లు శుభ్రం చేయించాలని, తదితర సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజు వారీ ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ పన్నులు తగ్గించాయని తెలిపారు..ఈ సంస్కరణల వల్ల ప్రజలకు చాలా ఆదా అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ఏర్పాటుచేసిన వ్యవసాయ పరికరాల ప్రదర్శనా స్టాళ్లను కలెక్టర్, ఎమ్మెల్యే తిలకించారు.కార్యక్రమంలో , జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీ ఎంఐపీ పీడీ శ్రీనివాస్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీని మరిచిన గ్రామ పంచాయతీలు

## -ఎంపీడీఓ కార్యాలయం, దుద్యాల, ముసలిమడుగుల్లో తప్పా అన్ని గ్రామాపంచాయతీల్లో జరగని గాంధీజయంతి

**కొత్తపల్లి - నంది పత్రిక :** అక్టోబర్ రెండవ తేది అంటే మహాత్మగాంధీ జయంతి దేశానికే ఒక పండగ లాంటిది. ఆరోజు ప్రతి అధికారి వారి కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తారు. అయితే ఆ గాంధీ జయంతిని మండలంలో అన్ని గ్రామ పంచాయతీ అధికారులు మరిచారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది. ముసలిమడుగు, దుద్యాల గ్రామాలలో ఎన్ ఆర్జీఎస్, సచివాలయ సిబ్బంది తప్పా మిగిలిన గ్రామపంచాయతీలలో ఏ అధికారికూడా గాందీజయంతిని పాటించపోవడంతో పాటు సచివాలయాలను చుట్టపు చూపుగానైనా తెరవలేదు. దీంతో గ్రామాల ప్రజలు అధికారులు గాంధీ జయంతిని ఎందుకు విస్మరించారని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు అయితే మధ్య నిషేదం ఉన్నా మందు సేవించి రోడ్డుపై పడిపోవడం గాంధీ జయంతి అంటే చిన్నచూపు ఇట్టే తెలిసిపోతుంది.



# పీవోకేలో పాకిస్థాన్ దారుణం.. తీవ్రంగా స్పందించిన భారత్

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో పాకిస్థాన్ అణిచివేత విధానంపై భారత ప్రభుత్వం తొలిసారిగా స్పందించింది. పీవోకేలో నెలకొన్న అశాంతి, నిరసనల నేపథ్యంలో, ఆ ప్రాంతంలో పాకిస్థాన్ భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని, ఆ దేశాన్ని జవాబుదారీగా చేయాలని భారతదేశం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాకిస్థాన్ అణిచివేత విధానమే పీవోకేలో అశాంతికి దారితీసిందని అన్నారు. పీవోకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతోన్న నిరసనలు, అమాయక ప్రజలపై పాక్ బలగాల అరాచకత్వం తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. పాక్ అణిచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి ప్రధాన కారణమని తాము విశ్వసిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కాగా, సెప్టెంబర్ 26 నుంచి అవామీ యాక్షన్ కమిటీ (ఏఏసీ) నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు కొనసాగుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తమను దశాబ్దాలుగా రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి





## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక....**ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం అయ్యేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ విడుదల కాలేదన్నారు..అయితే ప్రాథమికంగా సమాచారం అందిందని, పర్యటన కు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రధానమంత్రి తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి జిల్లాకు రానున్నారని తెలిపారు. నగరంలో ప్రధానమంత్రి 4 వేల మందితో సమావేశం ఉంటుందని, రైతు బజార్ సర్కిల్ నుంచి నంద్యాల చెక్ పోస్ట్ వరకు రోడ్ షో నిర్వహిస్తున్నందున అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగరంలో సుందరీకరణ, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, అవసరం ఉన్న వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ ను ఆదేశించారు. వీవీఐపీ ప్రయాణించే రూట్ లో బ్యారికేడింగ్, హెలిపాడ్ ల నిర్మాణంపై ఆర్ అండ్ బి ఎస్ ఈ తో చర్చించారు. మీటింగ్ ప్రాంతంలో లెవెలింగ్, ఎగ్జిట్, ఎంట్రీ తదితర ఏర్పాట్లు చేయాలని, మెడికల్ క్యాంప్, హై స్పీడ్ ఇంటర్నెట్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్, ఫుడ్ అరేంజ్మెంట్స్, వీఐపీ లకు వసతి, కంట్రోల్ రూమ్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు



**పాములపాడుఅక్టోబర్ 3 (నంది పత్రిక)–:** మండలంలో ప్రజలు దసరా వేడుకలలో ఘనంగా నిర్వహించుకున్నారు ఉదయం తెల్లవారుజామునుండే అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి అమ్మవారికి పండితులు విశేష పూజలు హెూమాలు నిర్వహించి ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ సందరరేగా దసరా పండుగ విశిష్టతను గురించి వివరించారు దసరా పండుగ చరిత్ర పురాణాల్లో రెండు ప్రధాన కథల ఆధారంగా ఉంది. తొలిదిగా, మహిషాసురుని సంహారానికి గుర్తుగానే దుర్గామాత విజయాన్ని అందుకున్న రోజుగా ఈ పండుగను జరుపుకుంటారు. బ్రహ్మదేవుని వరంతో మహిషాసురుడు దేవతలను జయించి ఇంద్రపదవి చేపట్టాడు. దీన్ని ఎదుర్కొనేందుకు త్రిమూర్తుల తేజంతో దుర్గాదేవి ఆవిర్భవించి, తొమ్మిది రోజులు భీకర యుద్ధం చేసి చివరికి మహిషాసురుని సంహరించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి అంటే దసరా పండుగను జరుపుకుంటారు.ఇంకో కథ ప్రకారం, రామాయణంలోని దేవుడైన శ్రీరాముడు రావణునిపై విజయాన్ని సాధించినదినంగా కూడా దసరా చరిత్రను పరిగణిస్తారు. అలాగే, పాండవులు వనవాసం ముగించుకొని ఆయుధాలు తిరిగి జమ్మి చెట్టుపై తీసుకున్న రోజునని కూడా ఒక విలక్షణమైన చరిత్ర ఉంది.దేశంలో వివిధ ప్రాంతాల్లో, వివిధ సంప్రదాయాలతో దసరా వేడుకలు జరిగే అతిపెద్ద పండుగలలో ఇది ఒకటి

## ఖైదీలు సత్ప్రవర్తనతో జాతిపిత మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి బాటలో నడవాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలునంది పత్రిక .....**ఖైదీలు సత్ప్రవర్తనతో జాతిపిత మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు. గురువారం పంచలింగాల గ్రామ సమీపంలోని జిల్లా కారాగారం లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి లీలావెంకట శేషాద్రి లు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖైదీల సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్నారు....ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజునే ఖైదీల సంక్షేమ దినోత్సవం కూడ జరుపుకుంటున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింస, శాంతి బాటలలో నడిచి దేశానికి స్వాతంత్రం తీసుకొని వచ్చారన్నారు. ఖైదీలందరూ సత్ ప్రవర్తన నడుచుకోవాలని, సత్ ప్రవర్తన తో బయట సమాజంలో స్వేఛగా జీవించాలన్నారు. ఇక్కడి నుండి విడుదలైన తర్వాత నేర ప్రవర్తనను మనసులో నుండి తీసివేసి బాధ్యత గల పౌరుడిగా ఉండాలని, మరల జైలుకు రాకుండ చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లను ఖైదీలకు అందించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్రతి మనిషి నేరం చేయాలనే ఆలోచన మనసు నుండి తీసివేసి స్వేఛగా బ్రతకాలని ఖైదీలకు సూచించారు.. ఒక్కసారి జైలుకు వచ్చిన వ్యక్తి మళ్లీ జైలుకు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి మనిషి క్రమశిక్షణతో బ్రతికే అలవాటును అలవర్చుకోవాలన్నారు. యువత జైలుకు వస్తే వారి కుటుంబం ఇబ్బందులు పడుతుందని కావున యువత మంచి మార్గంలో నడవాలని ఖైదీలకు సూచించారు.కార్యక్రమంలో సదరన్ రీజియన్ హెూమ్ గార్డ్ కమాండెంట్ మహేష్ కుమార్, జిల్లా కారాగారం సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .వెంకటేశ్వర్లు, జిల్లా కారాగారం సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.



## అహింసనే ఆయుధంగా మలుచుకునీ స్వాతంత్రం సంపాదించిన మహనీయుడు గాంధీజీ..



**వెలుగోడు, అక్టోబర్ 03 (నంది పత్రిక):**జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డిపిఐ) శ్రీశైలం నియోజకవర్గం మరియు వెలుగోడు టౌన్ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.సత్యాగ్రహం, అహింస అనే మహెూన్నత ఆయుధాలతో స్వాతంత్ర్య సమరానికి నూతన దిశానిర్దేశం చేసిన గాంధీగారి ఆశయాలను స్మరించుకుంటూ ఎస్డిపిఐ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. గాంధీ సూార్తే అందరికీ మార్గదర్శకమని, సమాజంలో సత్యం, అహింస, సమానత్వం పాటించాల్సిన అవసరముందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ ఉపాధ్యక్షులు హాఫీజ్ షఫీ, ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దిన్, కార్యదర్శి షేక్ తౌసీఫ్, కోశాధికారి మోయిన్, అసెంబ్లీ కమిటీ సభ్యులు సద్దాం హుస్సేన్, ఇంతియాజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళులు



**పాములపాడు అక్టోబర్ 3 (నంది పత్రిక)–:** బాపూ ఆదర్శాలు.. మానవ గమనాన్ని మార్చాయని బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీ మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పాములపాడులో గాంధీ 156వ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 121వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రాయపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత, భరత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులు గాంధీజీ అని అన్నారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో దేశంలో కొత్త ఉత్సాహం నింపారు. గాంధీజీ అసాధారణ జీవితం, ఆదర్శాలు మానవ చరిత్ర గమనాన్ని మార్చాయని, ధైర్యం, నిరాడంబరతతో మార్పును సాధించుకోవచ్చని ఆయన నిరూపించారు. ప్రజలకు సేవ చేయడం, ఇతరులపై కరుణతో ఉండటమే మన సాధికారికతకు శక్తిమంతమైన సాధనాలు అని విశ్వసించారు.

**నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం** తన జీవితమంతా నిజాయితీగా బతికిన శాస్త్రి చనిపోయేవరకు సొంత ఇంటిని నిర్మించుకోలేక పోయారు. దేశ ప్రధాని కాకముందు అలహాబాద్ మునిసిపల్ ఎన్నికలలో గెల్చిన సమయంలో ట్రస్టు ద్వారా వచ్చిన ఇంటి స్థలాన్ని తిరిగి ట్రస్టుకు అప్పజెప్పి మరణించే వరకు సొంత ఇల్లు లేకుండా జీవించిన నిరాడంబరుడు లాల్ బహదూర్ శాస్త్రి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, రుద్రవరం షేక్ ఇమ్రాన్ ఖాసిం, శేఖర్, దుర్గా శ్రీరామ్, శివకుమార్, శేషు కుమార్, పాల్గొన్నారు.

## సాంప్రదాయానుసారంగా దసరా ఉత్సవాలు – జమ్మిచెట్టుకు మొక్కులు చెల్లించుకున్న ప్రజలు



**కొత్తపల్లి– నంది పత్రిక :** మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు సాంప్రదాయానుసారంగా దసరా ఉత్సవాలు జరుపుకొన్నారు. గురువారం, శుక్రవారం రెండురోజులు గ్రామాలలోని ఆలయాల్లో మహిళలు, యువతి, యువకులు కుటుంబ సమేతంగా దేవతామూర్తులకు దూప నైవేద్యాలు, మొక్కలు చెల్లించుకున్నారు. పెద్దలు, యువకులు, యువతులు, మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి జమ్మిచెట్లకు మొక్కులు చెల్లించుకొన్నారు. దేవతా మూర్తుల విగ్రహాలను పల్లకిలో వేయించింప చేసి ఆయా ఆలయాల పురోహితులు గ్రామాల పురవీధుల వెంట మేళతాళాల నడుమ ఊరేగింపు చేశారు. అనంతరం గ్రామ పొలిమేరలోని జమ్మిచెట్టు వద్దకు వెల్లి అక్కడ చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అందరూ జమ్మి చెట్టు తిరుగుతూ మొక్కలు చెల్లించుకొని ఆకు వెంట తెచ్చుకొని పెద్దలకు మొక్కి ఆశీర్వాదాలు చెల్లించుకున్నారు



## దేవరగట్టు బన్నీ ఉత్సవం విషాదకరంగా ముగియడం బాధాకరం..

### ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు జిల్లా హెూళగుంద మండలం దేవరగట్టులో జరిగిన మాళమల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవంలో ఇద్దరు భక్తులు మరణించడంతో పాటు, వంద మందికి పైగా గాయపడటం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. ఘటన పై అధికారులతో మాట్లాడిన అయన...గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.. స్వామి జైత్ర యాత్ర విషాదకరంగా ముగియడం బాధాకరమన్నారు.. మ ృతుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని ఆయన తెలిపారు..

## ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూస్తాం

### – సర్పంచ్ షేక్ నాజియా

**కొత్తపల్లి– నంది పత్రిక :** గ్రామ పంచాయతీ లోని ప్రజలకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని సర్పంచు షేక్ నాజియా, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు' రహంతుల్లాలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎదురుపాడు, జడ్డువారిపల్లె గ్రామాలలో వీధిలైట్లు, డ్రైనేజీ శుభ్రం చేయించారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ ఎదురుపాడు గ్రామ పంచాయతీలో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే జడ్డువారి పల్లె, ఎదురుపాడు గ్రామాలలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే వీధి లైట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఎదురుపాడు ఎస్సీకాలనీలో డ్రైనేజీలో పూడికతీతపనులు, జమ్ములమ్మ గుడి వద్ద కొత్త చేతిపంపును భక్తుల సౌకర్యార్థంఏర్పాటు చేశామన్నారు.



## అక్టోబర్ 24 నుండి తేనెటీగల పెంపకంపై శిక్షణ

### కెవికె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు అక్టోబర్ 03,(నంది పత్రిక):** శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ మరియు నూనెగింజల మిషన్తో సమన్వయం చేసి తేనె ఉత్పత్తి పెంపు %ఒ% నూనెగింజల పంటల ఉత్పాదకత వ ృద్ధి ( ఎన్ బి హెచ్ ఎం) ఆధ్వర్యంలో ఏడు రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందని క ృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో గ్రామీణ యువకులు,తేనెటీగల పెంపకదారులు, తేనెటీగల పెంపకం పై ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని అన్నారు.శిక్షణలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం పద్ధతులు,నూనె గింజల మరియు ఉద్యాన పంటలతో తేనెటీగల పెంపకం సమన్వయం,తేనె ఉత్పత్తి పెంపు సాంకేతికలు,పరాగ సంపర్కం ద్వారా నూనె గింజల పంటలు మరియు ఉద్యాన పంటల ఉత్పదాకత పెంపు ప్రాయోగిక శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.క ృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో అక్టోబర్ 24 తేదీన ప్రారంభమవుతాయని అన్నారు.ఈ శిక్షణ లో పాల్గొనే వారికి ఉచిత వసతి,భోజన సౌకర్యం ఉంటుందని,శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేయబడుతుందని,ఎంపిక చేసిన రైతులకు ఆధునిక తేనె పెట్టలు ఉచితంగా ఇవ్వబడునని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు క ృషి విజ్ఞాన కేంద్రం బనవాని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఈ సందరరేగా ఆయన తెలియజేశారు.

## రాజరాజేశ్వరి దేవి గా కొలనుభారతి దేవి అమ్మవారు



**కొత్తపల్లి– నంది పత్రిక :** దసర శరన్నవరాత్రి వేడుకలు ముగిసాయి. విజయ దశమిని పురష్కరించుకొని కొలనుభారతి క్షేత్రంలో సరస్వతి దేవి అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో గురువారం భక్తులకు దర్శమిచ్చారు. చివరిరోజు ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ ఆమ్మవారికి విశేష అలంకరణ చేసి అభిషేకాలు, అర్చనలు, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. సుదూర ప్రాంతాలనుంచి కొలనుభారతిదేవిని దర్శించుకొనేందుకు భక్తులు భక్తశ్రద్ధలతో చేరుకొని అమ్మవారిని దర్శించుకొన్న అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

## ఇళ్ల వద్దే స్మార్ట్ కార్డులు పంపిణీ



**జూపాడుబంగ్లా అక్టోబర్ 3: (నంది పత్రిక)** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం బూతు ఇంచార్జ్ సీఎం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందరరేగా సీఎం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా రేషన్ సరుకులు పొందడానికి వీలుకల్పిస్తుంది న్నారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, తర్తూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు

## వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో టెలికానారెన్స్ నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన

**అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 3:నంది పత్రిక** ఒడిశా రాష్ట్రంలోని గోపాల్‌పూర్ సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విస్త ృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో అత్యవసర టెలికానారెన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి దిగి పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర జిల్లాల సిబ్బందిని కూడా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలకు తరలించి పంటల అంచనాలు వేయడంలో, రైతులకు సహాయం చేయడంలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా ప్రతి ఒక్క అధికారి కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్కన నిలబడి ఉంది. వాయుగుండం, వర్షాల ప్రభావం ఎంతటి సవాళ్లను విసిరినా, అధికారులు క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు తీసుకుని రైతులకు అండగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు.

**భారీ వర్షాలు వరద పరిస్థితులపై ఆరా** ఒడిసా, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం



జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్న అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో య న్ డి ఆర్ ఎఫ్ య స్ డి ఆర్ ఎఫ్, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు.

# 35- బొల్లవరంలో రీ-సర్వేను ప్రారంభించిన....తహశీల్దారు

## వి.చంద్ర శేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా అక్టోబర్ 3 (నంది పత్రిక)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినా రీ సర్వే ప్రాజెక్టు 3వ దశలో భాగంగా జూపాడుబంగ్లామండలము 35- బొల్లవరం గ్రామం రీ సర్వే పై అవగాహన కొరకు తహశీల్దారు వి.చంద్ర శేఖర్ నాయక్ ఆధ్వర్యం లో తాటిపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేసి రీ-సర్వే పై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా తహశీల్దారు మాట్లాడుతూ రీ-సర్వే విషయంలో వచ్చే అనుమానాలు, సందేహాలు అపోహాలు తీర్చడానికి రీ-సర్వే గ్రామ సభ నిర్వహించడమైనది అని తెలియజేశారు. రైతులు సర్వేకు తప్పనిసరిగా తమ వద్ద గల రిజిష్టర్ డాక్యుమెంట్స్, పట్టాదారు పాసు పుస్తకములు, డీ- పట్టా, 1బి , అడంగాలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ పోటోలు తో హాజరై, రైతులు రీ సర్వే కు ఖచ్చితంగా హాజరవ్వలని రైతులకు తెలియజేశారు. 35- బొల్లవరం గ్రామములో మొత్తం విస్తీర?ము : 2766.59ఏకరములు మొత్తం ఖాతాలు: 933 మొత్తం సర్వే నెంబర్లు 442 రీ సర్వే లో భాగంగా మొదట గ్రామము యొక్క సరిహద్దును గుర్తించి, ప్రభుత్వ భూమి సర్వే చేయడమైనది. రైతులకు ఫారం 19 యిచ్చి రైతుల సమక్షం రీ సర్వే చేయడం జరుగుతోంది అని తెలియజేశారు. రైతులు సర్వే టీమ్ వస్తున్నప్పుడు అందరు పొలం దగ్గరకు హాజరై రీ సర్వే సక్రమంగా జరుగులాగునా సహకరించాలి అని రైతులను కోరియున్నారు. మొక్కజొన్న పంటలు ఉన్నందున సర్వే చేయడానికి కొంత ఇబ్బంది ఉంటుందన్నారు. రైతులు పంటలు కోత జరిగిన తర్వాత సర్వే చెస్తే బాగుంటుంది అన్నారు. పంట తక్కువ వున్నా భూములు సర్వే జరిపి తదనంతరం పంట కోత జరిగిన పిదప మిగతా భూములు సర్వే చేయబడును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభకు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, జి.నాగన్న, మండల సర్వేయర్ డి అతీఫ్, సహాయ గణాంక అధికారి హనుమంతు, గ్రామ రెవెన్యూ అధికారి డి.బాలక ృష?, గ్రామ సర్వేయరులు వెంకట క ృష?, తరుణ్, బాలుడు, ఇందిరా, గ్రామ టీ డి పి నాయకులు శ్రీనివాస గౌడ్, లక్మన్న గౌడ్, వీరారెడ్డి, బాబీరెడ్డి గ్రామం రెవెన్యూ సహాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ , వర్తకులు, వినియోగదారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## ఈనెల 4వ తేదీన 'ఆటో డ్రైవర్ సేవలో' కార్యక్రమం ప్రతీ నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి ఈనెల 6వ తేదీన స్వచ్ఛంద్ర అవార్డుల కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్

**ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 3 :నంది పత్రిక** సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎంఈ , వర్తకులు, వినియోగదారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శు క్రవారం సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో రెండవ వారం చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం నిర్వహణాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలికానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ది కలుగుతుందో ప్రతీ కుటుంబానికి తెలియజేయాలన్నారు. ఇందుకోసం ప్రచురించిన కరపత్రాలను గ్రామ/వార్డ్ సచివాలయ స్థాయిలో ప్రతీ కుటుంబానికి అందించి, జీఎస్టీ 2.%వా% కింద ఏ వస్తువుపై ఏ మేరకు తగ్గింపు వర్తిస్తుందో తెలియజేసి, వారు వినియోగించుకునేలా అవగాహన కలిగించాలన్నారు. సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై జిల్లాలో నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతున్నదని, మొదటివారం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులు ధరల పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రెండవ వారంలో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని, రెండవ వారంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగాలపై జీఎస్టీ సంస్కరణలపై ఎంఎస్ఎంఈ , వర్తకులు, వినియోగదారులతో మండల, నియోజకవర్గ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యేక షాపింగ్ మేళాలు నిర్వహించేలా ఎంపిడిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 4వ తేదీన ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి ఈనెల 4వ తేదీన 'ఆటో డ్రైవర్ సేవలో' కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రారంభించనున్న ద ృష్టా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి కనీసం 500 మంది లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలనీ, ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈనెల 6వ తేదీన 'స్వచంద్ర అవార్డు' ల కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి స్వరా?ంధ్ర.. స్వచంద్ర కార్యక్రమంలో జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు, జిల్లా స్థాయిలో 51 అవార్డులు లభించాయన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే అవార్డుల ప్రధానం కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, జిల్లా మంత్రివర్యులు, పలువురు ప్రజాప్రనిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున కార్యక్రమం నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అక్టోబర్ 10 న నిర్వహించ నున్న పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఏపీ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్ శాంతిప్రియ

**భీమవరం చీఫ్ బ్యూరో: అక్టోబర్ 3, నంది పత్రిక.** భీమవరంలో అక్టోబర్ 10న నిర్వహించనున్న "పెన్షన్ అదాలత్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు "పెన్షన్ అదాలత్ - ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎట్ యువర్ డిస్ట్రిక్ట్" అనే కార్యక్రమాన్ని జిల్లాల వారీగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల డ్రాయింగ్ ఆఫీసర్లకు, పెన్షన్ మంజూరు అధికారులకు మార్గనిర్దేశం చేయడం, ఉద్యోగులు, పెన్షనర్ల పెన్షన్ ప్రతిపాదనలను సకాలంలో, సరైన రీతిలో సమర్పించడం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీని కారణంగా పదవీ విరమణ తేదీకి ముందే పెన్షనర్ ప్రయోజనాలను అధికారం పొందేలా చేస్తుందన్నారు. పెన్షనర్లు, డిడిఓల దగ్గరకే రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయం అధికారులు రావడం వారి ఫిర్యాదులను పరిష్కరించడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం అధికారులు విశాఖపట్నం, చిత్తూరు, కర్నూలు, కడప, పాడేరు, తిరుపతి, వెలగపూడి ఏపీ సెక్రటేరియట్, ఎపి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలు మంగళగిరి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరు, వినజమూరులో పెన్షన్ అదాలత్ లను నిర్వహించడం జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పెన్షనర్లు మరియు డిడిఓల అభ్యర్థన మేరకు, ఈ కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 10వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. "పెన్షన్ అదాలత్" కార్యక్రమంలో ఏపీ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ తో పాటు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర స్థాయి అధికారులు డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎన్.ఆశ్రిత పట్నాయక్, ఏపీ స్టేట్ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డా.ఎన్.మోహనరావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు ఎస్.బాలాజీ, టి.విజయ్ కుమార్, ఎస్.నాగ మురళి, పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పశ్చిమ గోదావరి జిల్లా పెన్షనర్లందరికీ హ ృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ ఆ ప్రకటనలో తెలిపారు.



# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు అక్టోబర్ 03,(నంది పత్రిక)** కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత కలెక్టర్ డా.ఏ.సిరి ని అసెంబ్లీ సమావేశాలు బిజీ షెడ్యూల్ వలన ఇంతవరకు కలవలేక పోయానని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశానని అన్నారు.ఈ సందరరేగా ఆమెకు పుష్పగుఛరే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివ ృద్ధి పనులపై చర్చించానని అన్నారు.టెక్స్ టైల్ పార్క్, ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు గాజులదిన్నే ప్రాజెక్టు నిర్వహణ పూర్తికి నిధుల కేటాయింపుపై చర్చించాని వెల్లడించారు.భారీ వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులను, ఇతర పంట రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ని కోరానన్నారు.

# తగ్గిన జిఎస్టి స్లాబులు అమలు పరిశీలనకు సోనో విజన్ షాప్ ఆకస్మిక తనిఖీ

## తగ్గించిన జి.ఎస్.స్టి స్లాబ్ ల ప్రకారం అమ్మకాలు జరపాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 3 నంది పత్రిక** భీమవరం పట్టణంలో జువ్వలపాలెం రోడ్డులో ఉన్న సోనో విజన్ షోరూం ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఎలక్ట్రానిక్ గూడ్స్ అమ్మకాలు ఎలా జరుగుచున్నాయి ఆరా తీశారు. ఇటీవల ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్లు తగ్గించిన శాతానికి మాత్రమే వినియోగదారులకు అమ్మకాలు జరగాలని ఆదేశించారు. అమ్మకాలు జరిపిన వస్తువుల బిల్లులను స్వయంగా పరిశీలించారు. జిఎస్టి తగ్గింపు ధరలకు మించి అమ్మకాలు జరిగినట్టు ఏమైనా తమ ద ృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఏ షాపులోనైనను జిఎస్టి స్లాబ్లు అమలు చేయకపోతే ప్రజలు ఫిర్యాదులు చేయాలని అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ వి.కేదారేశ్వర రావు, సోనోవిజన్ మేనేజర్ రాఘవేంద్రరావు, ఇంచార్జ్ అన్వర్, తదితరులు ఉన్నారు. ..



# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్ 03:నంది పత్రిక** మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆదాయం తగ్గితే ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చినదే "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక సాయం అందించే పథకం ప్రారంభం సందరరేగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దసరా పండగ సమయం అని, కొద్ది రోజుల్లో దీపావళి పండుగ కూడా రాబోతోందని, ఈ పండుగల సమయంలో ఆటో డ్రైవర్ల, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అక్టోబర్ 4 నుంచి "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించిందన్నారు ఎంపీ. గతంలో వైసిపి ప్రభుత్వం "వాహన మిత్ర" పథకం పేరుతో పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చేదనీ, అదే సమయంలో జరిమానాల పేరుతో అంతకు రెట్టింపు ఆటో డ్రైవర్ల నుంచి వసూలు చేసేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి వేధింపులు ఏమి లేవని చెప్పారు. ఏ రోజు ఆటో నడపకపోయినా ఆ రోజు ఇంట్లో పూట గడవని పరిస్థితుల్లో నిరంతరం కష్టపడుతూ బతికే వ ృత్తి ఆటో డ్రైవింగ్ అని, ఆటో డ్రైవర్లలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉంటున్నారని, వీరికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందించే 15 వేల ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఇటీవల కూటమి ప్రభుత్వం "శ్రీ శక్తి" పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల ఆటోలో వెళ్ళే ప్రయాణికుల సంఖ్య కొంత తగ్గితే ఆటో డ్రైవర్లకి నష్టం జరుగుతుందేమో అనే ఉద్దేశంతో, వీరిని కూడా ఆదుకోవాలని భావించిన మన గౌ. ముఖ్యమంత్రి గారు ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 15 వేల రూపాయలు చొప్పున సాయం అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చినట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు సాయం అందిస్తున్నారని, ఇందులో మన ఏలూరు జిల్లా నుంచి 10,655 మందికి లబ్ధి పొందుతున్నారని, వీరిలో 9,193 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉన్నారన్నారు. ఈ సాయానికి గాను గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఏలూరు జిల్లా ఆటో డ్రైవర్ల తరపున క ృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవింగ్ లో ఉండే సోదరులు ఈ డబ్బులను ఆటో నిర్వహణ, మరమ్మతులు, కుటుంబ అవసరాలు దేనికైనా వాడుకోవచ్చునని చెబుతూ, ఈ పండుగల సమయంలో ఆటో సోదరులంతా తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఈ సంతోషాన్ని పంచుకుంటూ, కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకుంటున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# ఎగువ అహోబిలంలో వైభవంగా ద్వార తోరణ పూజ..



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎగువ అహోబిలంలో వేద పండితులు ద్వార తోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. పవిత్రోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా వైష?వ సంప్రదాయంలో శ్రీ విశ్వక్సేనుని ఆరాధించి పూజలు నిర్వహించారు. ధ్వజాన్ని ఆలయ ధ్వజస్తంభం పై ఆరోహణం చేశారు. భేరి పూజతో సమస్త దేవతలకు ఆహ్వానం పలికారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో విశ్వరూపం, నవ కలశ స్థాపన పూర్వక తిరుమంజనం, యాగశాలలో అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకొని శ్రీ జ్వాలా నరసింహస్వామి, శ్రీ చెంచులక్ష్మి అమ్మవార్ల మూలవిరాట్, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి





## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్ జడ్జ్ యామిని, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ లతో కలసి స్థానిక పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారగారలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## బోర్డ్ ఆఫ్ విజిటర్స్ మీటింగ్

**వైఎస్ఆర్ కడప జిల్లా చీఫ్ బ్యూరో,అక్టోబర్ 03 :నంది పత్రిక** శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనను అలవర్చుకుని మంచి పౌరులుగా మారాలనిజిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. శుక్రవారం స్థానిక కేంద్ర కారాగారంలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్,ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్ జడ్జ్ యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాబా ఫక్రుద్దీన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నో వసతులను కల్పించిందన్నారు. క్షణికావేశంలో నేరం చేసి ఇక్కడకు ఖైదీలుగా వచ్చిన మీరు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలన్నారు. గతమంతా మర్చిపోయి ఇక్కడ నుండి విడుదల య్యాక ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని అందుకుని హుందాగా జీవిస్తూ..సమాజంలో గౌరవ ప్రతిష్టలను పొందా లన్నారు. విద్య ఇతరులతో, ఎలా మాట్లాడాలి..ఎలా నడుచు కోవాలి, కోపం వచ్చినప్పుడు ఆ కోపాన్ని మనలోనే ఎలా అణచుకోవాలి అన్న సంస్కారం నేర్పిస్తుందన్నారు. కారాగారం లో ఉన్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించాలని ఖైదీలను ఉద్దేశించి అన్నారు. ఎం ఏ సోషియాలజీలో గోల్డ్ మెడల్ సాధించిన ఖైదీని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కారాగారాలలో ఖైదీలకు వివిధ రకాల వృత్తుల్లో శిక్షణ ఇప్పించి వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి సహాయాన్ని అందిస్తామని కలెక్టర్ ఖైదీలకు భరోసా ఇచ్చారు. ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్ జడ్జ్, యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ..నేర ప్రవృతిని విడనాడి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారవ్వాలన్నారు. కారాగారాలలో చదువుకోవడానికి ఆసక్తి ఉన్న ఖైదీలు..తాము చదువుకోవాలని ఇక్కడ అధికారుల ద్వారా మాకు దరఖాస్తు చేసుకుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా విద్యను అభ్యసించుకోవడానికి సహాయం అందిస్తా మన్నారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయ మును సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, వంటగదులను, వసతి గదులను, టాయిలెట్లను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలు ఇచ్చారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, మానసిక వ్యాధులతో బాధపడే ఖైదీల ఆరోగ్య విషయాలను మరియు వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు సకాలంలో మందులను వాడాలని తెలియజేశారు, జైలు పరిసరాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. జరిగినది, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్,జిల్లా జడ్జి ఎస్పీ లతో కలిసి ఖైదీల వీడియో కానారేన్స్ ఈ ములకత్ హాలును పరిశీలించారు అనంతరం. ఖైదీలకు అందుతున్న వైద్య సేవలు తదితర అంశాల పై డాక్టర్లతో మాట్లాడారు. వంటశాలను పరిశీలించి ఖైదీలు టైం ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం ఖైదీల తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు తయారు చేసిన వస్తువులను, వర్కుషాప్ లను జిల్లా కలెక్టర్, జడ్జి,ఎస్పీ ఆశక్తిగా తిలకించారు.

బోర్డ్ ఆఫ్ విజిటర్స్ సభ్యులుగా ఉన్న జిల్లా అధికారులతో కేంద్ర కారాగారంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగారం, పర్యవేక్షణ అధికారి కె.రాజేశ్వరరావు,మహిళా కారాగారం పర్యవేక్షణ అధికారి కృష?వేణి, డిప్యూటీ సూపర్డెంట్ వెంకటేశ్వ రరావు, కృష?వేణి, పాల్గొన్నారు సివిల్ సర్జన్ నవీన్, బోర్డ్ ఆఫ్ విజిటర్స్ మీటింగ్ సభ్యులు,ఖైదీల సంక్షేమానికి కృషి చేస్తున్న స్వఛరేద సంస్థల ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు





# ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా అమ్మవారి వసంతోత్సవం



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఈ ఏడాది దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా మంగళవాయిద్యాల మధ్య ఘనంగా ముగిశాయి. శరన్నవరాత్రుల అనంతరం, శుక్రవారం రోజు వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి పల్లకిపై ప్రతిషి'ంచి ఊరేగింపు నిర్వహించారు. సంఘ సభ్యులు, ప్రజలు భక్తులు రంగులు చల్లుకుంటూ పట్టణంలో సందడి చేశారు.

## శ్రీశ్రీశ్రీ కాళికామాత సేవలో దురగడ్డ శిల్పి బాలు .



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్3 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు అమ్మవారి వసంతోత్సవం మహా నివేదన నిర్వహించారు అన్న ప్రసాద వితరణ ఉభయ దాతలు శిల్పి బాలసుబ్రమణ్యం ఆచారి (బాలు) దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

## అమీన్ పీర్ దర్గా ఉరుసుకు ముఖ్య అతిథిగా మంత్రి ఫరూక్ కు ఆహ్వానం

**-నవంబర్ 5 నుండి 9వ తేదీ వరకు కడప దర్గా ఉరుసు మహోత్సవం**



**అమరావతి అక్టోబరు3. అక్టోబర్ 03. (నంది పత్రిక ):**కడప అమీన్ పీర్ దర్గా( పెద్ద దర్గా) ఉరుసు మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను దర్గా ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్ పీర్ దర్గా ప్రతినిధుల బృందం మంత్రి ఫరూక్ ను కలిశారు. నవంబర్ 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉరుసు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి ఫరూక్ కు ప్రతినిధుల బృంద సభ్యులు వివరించారు. ఉరుసు మహోత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని , అందుకు తగినట్లుగా ఉరుసు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అమీన్ పీర్ దర్గా మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు దర్గా ప్రతినిధుల బృంద సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ దర్గా ప్రతినిధుల బృందంతో మాట్లాడుతూ కడపలో జరిగే అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవానికి తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు.

## ఫ్రెండ్స్ బ్లడ్ డొనార్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో

**రాజుపాలెం అక్టోబర్ 3 నంది పత్రిక** రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామంలో దస్తగిరి స్వామి పండుగ మరియు దసరా పండుగ సందర్భంగా రక్తదాన శిబిరము నిర్వహించడం జరిగింది, ఈ రక్తదాన శిబిరంలో 15 మంది రక్తదాతలు స్వఛరేదంగా రక్తదానం చేయడం జరిగింది, ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆర్ నాల్డ్ జిమ్ న్యామతుల్లా అన్నగారు, ఈ రక్తదాన శిబిరంలో మొదటిసారిగా రక్తదానం చేసినటువంటి జడ్పీహెచ్ఎస్ స్కూల్ హిందీ ఉపాధ్యాయులు హుస్సేన్ పీరా సార్ గారిని మరియు ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ టీం నెంబర్స్ అయినటువంటి సుబ్బరాయుడు, బాబా ఫక్రుద్దీన్ ( దత్తు ) ఇరువురిని న్యామతుల్లా గారు మరియు స్కూల్ హెడ్మాస్టర్ అయినటువంటి సురేష్ సార్ గారి చేతులమీదుగా శాలువాతో సత్కరించడం జరిగింది,న్యామతుల్లా అన్నగారు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాతలు స్వఛరేదంగా బ్లడ్ బ్యాంకులో గాని, స్వఛరేద సంస్థలు నిర్వహించే బ్లడ్ క్యాంపులలో గాని స్వఛరేదంగా రక్తదానం చేయమని చెప్పడం జరిగింది, స్కూల్ ఉన్నత ఉపాధ్యాయులు అయినటువంటి సురేష్ సార్ గారు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ఫౌండర్ మహమ్మద్ ఉమర్ మరియు టీమ్ నెంబర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో రక్తదానం చేసినటువంటి ప్రతి ఒక్క రక్తదాతకు హృదయపూర్వక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, రక్తదానం చేయండి బి ప్రాణదాతలు కండి



# అక్రమ కేసులపై డిజిటల్ బుక్ ఆవిష్కరించిన వైసిపి నాయకులు

**పోరుమామిళ్ల అక్టోబర్ 03(నంది పత్రిక):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులను పెడుతూ జైలుకు పంపుతూ భయభ్రాంతులను సృష్టిస్తున్నారని, వైసిపి కార్యకర్తలపై దౌర్జన్యాలు, హత్యలు జరిపి తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారని వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన డిజిటల్ బుక్ లో పేర్కొన్నారు.ఆ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వం సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, చిత్త రవి ప్రకాష్ రెడ్డి సర్పంచ్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు రాజీవ్ భాష, చిత్త గిరి ప్రణీత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెన్నూ రాజశేఖర్, చపా టీ నారాయణ రెడ్డి, చవ్వా వెంగళరెడ్డి, వీరభద్రుడు సర్పంచ్, కృషా?రెడ్డి ఎంపీటీసీ, రమణారెడ్డి సర్పంచ్, చపాటీ సాయి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో కొంతమంది పోలీస్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులను బనాయిస్తూ జైలుకు పంపుతున్నారని, ఈ విషయంపై అనేక సందరాళ్లో హైకోర్టు పోలీసులను తప్పు పట్టినా అక్రమ కేసులు పెడుతూనే ఉన్నారని చెప్పారు. రెండు రోజుల క్రితం కడపలో మాజీ మంత్రి అంజాద్ భాష సోదరునిపై అక్రమంగా కేసు రిజిస్టర్ చేయడం, ఈ విషయం ఎస్పీకి చెప్పడం, ఎస్పీ ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను వి.ఆర్. కు పంపించడం, నిన్న అంజాద్ భాష పి.ఏ.ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా జడ్జి సీరియస్ అవ్వడం ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రంలో కొద్దిమంది పోలీస్ అధికారులు, అధికార పార్టీ నాయకులు మాత్రమే ఇలా అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నాయని, ఇంకో రెండేళ్లు మాత్రమే అధికారంలో ఉంటారని, ఎన్నికలకు ముందు ఆరు నెలలు కోడ్ వస్తుందని పేర్కొన్నారు. ఈ ఒకటిన్నర సంవత్సరంలో అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలని, లేకపోతే పార్టీ అధ్యక్షుడు జగన్ చెప్పినట్లుగా అక్రమ కేసులు పెట్టిన వారిని రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా చట్ట ప్రకారం కోర్టు ముందు హాజరుపరుస్తామని హెచ్చరించారు. కావున ఇప్పుడు డిజిటల్ బుక్ లో ఎక్కడ వైసిపి కార్యకర్తలకు అన్యాయం జరిగినా, ఈ డిజిటల్ బుక్ ను ఉపయోగించుకోవాలని, అందుకే పోరుమామిళ్ల మండలంలో ప్రారంభించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్, రాజారెడ్డి, ఎంపీటీసీ మహబూబ్ బాషా, డాక్టర్ మాబు, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, జెకె మస్తాన్, శేఖర్, ప్రసాద్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాంధీ జయంతి నాడే దసరా



## మాంసం విక్రయించొద్దని మున్సిపల్ అధికారుల నోటీసులు

## బెల్టుషాపులలో మద్యం స్టాక్ ఫుల్

**నంద్యాల రూరల్, (నంది పత్రిక):** ఉద్యోగ, ఉపాధి, వ్యాపారం నిమిత్తం పట్టణాలకు వెళ్లిన వారు దసరా పండుగకు స్వగ్రామాలకు చేరుకున్నారు. బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. వాహనాలు, యంత్రాలకు పూజలు చేసి మాంసంతో వంటకాలు, మిత్రులతో కలిసి మద్యం సేవించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. కాగా, ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా పండుగ వచ్చింది. దీంతో జీవహింస చేయొద్దని, మద్యం దుకాణాలను మూసి ఉంచాలని ప్రభుత్వం నిబంధనలు విధించింది. అయితే, పండుగ రోజు కూడా మద్యం, మాంసం ముక్క లేకుంటే ఎలా అంటూ ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

**మాంసం దుకాణాలకు నోటీసులు**ఈ నెల 2న గురువారం గాంధీ జయంతి సందర్భంగా మేకలు, కోళ్ల జీవహింస



చేయవద్దని బుధవారం మున్సిపల్ అధికారులు మాంసం విక్రయ దుకాణదారులు, హెూటళ్లకు నోటీసులు అందజేశారు. హెూటళ్లలో సైతం మాంసం కూర వండరాదన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

**బెల్టుషాపులలో స్టాక్...** గాంధీ జయంతి రోజున మద్యం విక్రయాలపై గ్రా మాలలో అంతగా పట్టింపు ఉండదనే ఉద్దేశంతో బె ల్టుషాపుల నిర్వాహకులు మద్యం బాటిళ్లను నిల్వచే సి పెట్టారు. పట?ణ, మండల కేంద్రాల నుంచి బెల్టుషాపులకు వచ్చి కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో బ్రాండెడ్ మద్యాన్ని తెచ్చిపెట్టినట్లు తెలిసింది. వైన్స్ లు బంద్ ఉండడంతో అధిక ధరలకు విక్రయించి లాభం పొందవచ్చని నిర్వాహకులు భావిస్తున్నారు.

నంది పత్రిక

శనివారం 04-10 -2025

# గిరి బలిజ జీ ఓ 5 స్టేటస్ కో ను స్వాగతించి న రాష్ట్ర కాపు జేఏసీ






## జీ ఓ 5 పూర్తిగా రద్దు చేయాలనీ డిమాండ్ చేసిన చందు జనార్ధన్ జీ ఓ 7 ను తెచ్చిన సీఎం. డిప్యూటీ సీఎం, నారా లోకేష్, సానా సతీష్ కు ధన్యవాదా లు - జేఏసీ కాపు బలిజ వర్గ సమస్య లను తీర్చాలని డిమాండ్ చేసిన. జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్

విజయవాడ.చీఫ్ బ్యూరో అక్టోబర్ 3 నంది పత్రిక దొమ్మరులను గిరి బలిజ గా మార్చిప్రభుత్వం ఇచ్చిన జీ ఓ నెంబర్ 5 పై స్టేటస్ కో ఇచ్చి జీ ఓ 7 ను ఇవ్వడాన్ని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ స్వాగతి స్తూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కాపు జేఏసీ శుక్రవారం విజయవాడ లో ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో చందు జనార్దన్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పెద్దలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి వర్యులు టీడీపీ అది నేత నారా లోకేష్ , బీసీ వెలఫేర్ మంత్రి సవిత ఆశాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ కి, రాజ్య సభ సభ్యులు సా నా సతీష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.గిరి బలిజ పేరు తో బలిజ, కాపు వర్గాలను అవమానించారని, కులం చాలా అవమానానికి గు రయ్యిందని చందు జనార్దన్ ఆవేదన వ్యక్తం చేసారు.కాపు వర్గాల సమస్య లు అనేకం ఉండగా కొత్త సమస్య లను తెస్తున్నారని దశాబ్దాల నుండి ఉన్న సనస్యలు వెంటనే పరిష్కారం చూపాలని ప్రభు త్వానికి చందు జనార్దన్ విజ్ఞప్తి చేసారు. కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ఉన్న సమస్య బీసీ రిజర్వేషన్ కు పరిస్కారం చూపాలని, కాపు కార్పొరేషన్ కు నిధులు మంజూరు చెయ్యాలని, కాపు భవనాల నిర్మాణం పూర్తి చెయ్యాలని,క ృష? జిల్లాకు స్వర్గీయ వంగవీటి మెహన రంగా నామకరణం చెయ్యాలని, జనాభా దమాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో, రాజకీయ పదవుల్లో ప్రా ధాన్యత నివ్వాలని, డిమాండ్ చేసారు.ఉద్యోగులు గా ఉన్న కాపు లకు ప్రాధాన్యత గల స్థానంలో పోస్టింగ్ ఇవ్వాలని జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.బీసీ రెసర్వేషన్, ఇతర సమస్య ల పరిష్కకోసం రాష్ట్ర కాపు జేఏసీ నిరంతరం గా ఉద్యమం కొనసాగుతుందని అందు లో భాగంగా అన్నిజిల్లాలో సమావేశం లు పర్యటన ల అనంతరం బీసీ రెసర్వేషన్, సమస్య ల సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చందు జనార్దన్ తెలిపారు.గిరి బలిజ 5 తొలగించాలని జరిపిన ఉద్యమానికి మద్దతు తెలిపి న శ్రీ క ృష? దేవరాయ కాపు ఉద్యోగుల సంఘం కన్వీనర్ సోమరౌతు రామక ృష? కి, కాపు ఉద్యోగులకు, టీచర్లకు,రాయలసీమ బలిజ సంఘ నాయకులకు, కర్నూల్, అనంతపురం, నంద్యాల, పుటపర్తి, కడప, గుత్తి, గుంతకల్లు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, చితూర్ బలిజ సంఘ నేత లందరికి ఉద్యమ వందనాలు తెలిపిన చందు జనార్దన్,జీ ఓ 5 ఉప సంహారణ కోసం సమాలోచన లు జరిపిన మాజీ సీ ఎస్ రామమోహన్ కే న్ కుమార్ , మెండు చక్ర పని పీవీరావు , ఏ వీ రత్నం , కటారి అప్పారావు, గాళ్ళ సుబ్రహ్మణ్యం గారికి ధన్యవాదములు తెలిపారు. జీ ఓ 7 ను తెచ్చేందుకు సమన్వయము చేసిన రంగిశెట్టి మంగబాబు గారికి, జీ ఓ ను తెచ్చిన సోదరులు పెద్దలు సానా సతీష్ రాజ్యసభ సభ్యులు గారికి ఉద్యమభి వందనాలు ఈ మీడియా సమావేశం లో ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, కడప జేఏసీ నాయకులు సమతం రాము, చందు భావనా రాయణ, కేటీనీడు భాస్కర్, రాధా రంగా మిత్రమండలి ముళ్ళపూడి నాగేశ్వరరావు, సుంకర సాంబశివరావు, చందు భావన్నారాయ, పంచకర్ల రాంబాబు, ఆటో నగర్ అధ్యక్షులు రాజనాల బాబ్జి,తోట సంబశివరావు,కొండి శెట్టి రాజేంద్ర, ప్రయివేట్ స్కూల్స్ సంగం అధ్యక్షులు సాయి, రాష్ట్ర సెక్యూరిటీ అధ్యక్షులు సుమన్, కంది నాయుడు, పెన్నేరు దామోదర్, కటకం ధర్మారావు, గంటా సాయి వరప్రసాద్,ఎర్రం శెట్టి అంజిబాబు,ఆకుల తిరుమల రావు, జొన్న రాజేష్,,వెంకట, నానాజీ,పురం శెట్టి బాబ్జి, కుటుంబరావు,లు పాల్గొన్నారు

# “ఆటో డ్రైవర్ సేవలో...” కూటమి ప్రభుత్వం..!

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అందించే మరో కొత్త పథకానికి శ్రీకారం నేడు (04-) విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు, వైఎస్ఆర్ కడప జిల్లాలో 11,456 మందికి మొత్తం రూ. 17.18 కోట్ల లబ్ది

కడప, చీఫ్ బ్యూరో అక్టోబర్ 3: నంది పత్రిక కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం.. డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 2,90,669 మందికి రూ.436 కోట్లను ఖర్చు చేయనుంది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందిస్తోంది. కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో ఆయా శాసన మండలి సభ్యులు లేదా శాసనసభ్యులు ఆధ్వర్యంలో శనివారం (04-10-2025) నాడు ఈ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్వహించడం జరుగుతున్నది.

**వైఎస్ఆర్ కడప జిల్లాలో...** వైఎస్ఆర్ కడప జిల్లాలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో కూడా ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నియోజకవర్గంలో 2835 మంది, కమలాపురం నియోజకవర్గంలో 1908 మంది, పులివెందుల నియోజకవర్గంలో 1296 మంది, బద్వేల్ నియోజకవర్గంలో 1268 మంది, మైదుకూరు నియోజకవర్గంలో 1254 మంది, జమ్మలమడుగు నియోజకవర్గంలో 1333 మంది, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 1562 మందికి కలిపి మొత్తం జిల్లాలో 11,456 మంది లబ్ధిదారులకు గాను రూ.17,18,40,000/- గౌరవ ముఖ్యమంత్రి వారి చేతుల మీదుగా లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ కానుంది. ఆయా నియోజకవర్గాల్లో ఉత్సవ వాతావరణంలో జరిగే "ఆటో డ్రైవర్ సేవలో..." ప్రారంభోత్సవ కార్యక్రమాలకు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉద్యోగులు, ప్రజలు పెద్దఎత్తున హాజరు కానున్నారు.



# పి హెచ్ సి వైద్యుల సమ్మెకు ఆశా యూనియన్ మద్దతు

## వైద్యుల సమస్యలు పరిష్కరించాలి
## జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 3,నంది పత్రిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు చేస్తున్న సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం) కడప జిల్లా సమితి సంపూర్ణమైన మద్దతును ప్రకటించిందని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ, కే కల్పన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యుల పీజీ ఇన్ సర్వీసును కొనసాగించాలన్నారు. వారికి ట్రైబల్ అలవెన్స్, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కాల పరిమితితో కూడిన ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్న తరువాత పీ హెచ్ సి లలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక రిజర్వేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం అర్హత సాధించేందుకు ఇన్ సర్వీస్ కోటను, క్లినికల్ కోటలో 50 శాతం అమలు చేసే వారిని తెలిపారు. ప్రభుత్వం దీన్ని సవరిస్తూ క్లినికల్ లో 15%, నాన్ క్లినికల్ కోటాలో 30 శాతానికి కుదించిందన్నారు. పీజీ పూర్తి చేసిన వైద్యుల ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పీజీ ఇన్ సర్వీస్ కోట పునరుద్ధరణ, నిర్దిష్ట కాల పరిమితిలో ప్రమోషన్లు, గిరిజన, సంచార చికిత్స అలవెన్సులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలన్నారు. వైద్యుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీఅనుబంధం) కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వైద్యులు చేస్తున్న ఆందోళనను మరింత ఉధ ృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి సి అమ్ములు, జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి బాలకులాయమ్మ, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## జాడ తెలియని భూమా ఆచూకీ
## ఆందోళనలో బంధువులు

బండి ఆత్మకూరు పల్లె నంది పత్రిక అక్టోబర్ 3 : మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన భూమా వెంకటేశ్వర రెడ్డి ఆచూకీ తెలియకపోవడంతో బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 1వ తేదీన భూమా వెంకటేశ్వర రెడ్డి ఓంకారానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ కాల్వ పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి కాలువలో గల్లంతయ్యాడు. భూమా కాలువలో పడిపోయి గల్లంతయి గురువారం నాటికి మూడు రోజులు అయినప్పటికీ అతనికి సంబంధించి ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదు. ఇందుకు సంబంధించి అక్కడి రెవెన్యూ కార్యదర్శి ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు విన వస్తున్నాయి. భూమా వెంకటేశ్వర్ రెడ్డి కాలువలో పడిపోయాడు అన్న విషయం తెలిసిన వెంటనే బండి ఆత్మకూరు తాసిల్దార్ పద్మావతమ్మ మాత్రం వెంటనే అప్రమత్తమై సిరివెళ్ల రుద్రవరం తాసిల్దారులతో మాట్లాడి మ ృతుని ఆచూకీ సహాయం అందించాలని వారికి సూచించారు. అయితే ఈ విషయంలో పోలీసులు సరైన రీతిలో స్పందించలేదని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. మ ృతుడు ఆచూకీకై ఓంకారం నుండి గాజులపల్లె వరకు డ్రోన్ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టామని ఎఎస్ఐ అక్బర్ శుక్రవారం ప్రకటించారు. మ ృతుడు వాగులో పడి మూడు రోజులు దాటిన తర్వాత డ్రోన్ సాయంతో చర్యలు చేపట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వెలుగోడు నుండి మద్రాసు వరకు ఉన్న తెలుగంగ కాలువ లో నీరు నిండుగా ప్రవహిస్తూ ఉంది. మ ృతుడి శవం ఈపాటికి చాలా దూరం కొట్టుకొని పోయి ఉంటుందని, మూడు రోజుల తర్వాత పోలీసులు గాలింపు చర్యలు చేపడితే ఎలాంటి ఫలితం ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ పద్మావతమ్మ వెంటనే స్పందించిన తీరులో పోలీసులు స్పందించి చర్యలు చేపట్టి ఉంటే భూమా వెంకటేశ్వర రెడ్డి శవం ఆచూకీ వెంటనే లభించి ఉండేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.





# నెల్లూరు లో వైద్య విద్యార్థిని ఆత్మహత్య

## నంద్యాల జిల్లా కు చెందిన విద్యార్థినిగా పోలీసులు గుర్తింపు




నెల్లూరు/ నంద్యాల బ్యూరో /బండి ఆత్మకూర్ నంది పత్రిక, అక్టోబర్ 03:-. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలోని సంత జూటూరు గ్రామానికి చెందిన కే సంజీవ రాయుడు లక్ష్మీదేవి దంపతుల కుమార్తె గీతాంజలి ( 19) అనే వైద్య విద్యార్థిని నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ ఆత్మహత్య కు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల దసరా సెలవులకు వచ్చిన గీతాంజలి గురువారం ఉదయం 10 గంటలకు నంద్యాల నుండి బస్సులో బయలుదేరి వైద్య కళాశాలకు చేరుకోవడం జరిగింది. అనాటమీ ప్రాక్టికల్స్ వెళ్లాల్సి ఉండగా రూమ్ లోనే ఉండి తోటి విద్యార్థులకు నేను పది నిమిషాల్లో వస్తాను మీరు వెళ్ళండి అని చెప్పి ఆత్మహత్య కు పాల్పడినట్లు సమాచారం. చదువులో చురుకుగా ఉండే మెడిసిన్ విద్యార్థిని ఇలా అనుకోకుండా అఘైత్యానికి పాల్పడంపై గ్రామంలో వారి సమీప బంధువులలో స్నేహితులలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టులలో 90% మార్కులతో ఇంటర్మీడియట్ లో విజయం సాధించిన గీతాంజలి రెండవ ప్రయత్నంలోనే మెడిసిన్ ప్రభుత్వ సీటును ఉచితంగా సాధించడం పట్ల తల్లిదండ్రుల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఆ సంతోషం అనతి కాలంలోనే అవుతుందని ఎవరు ఊహించలేదు మంచి భవిష్యత్తు ఉన్న మెడికల్ విద్యార్థిని మ ృతిపై లోతుగా దర్యాప్తు చేసి మరణానికి కారణాలను తెలియజేయాలని నెల్లూరు పోలీసులను కుటుంబ సభ్యులు బంధువులు కోరుచున్నారు.

# అక్రమ నిర్మాణాలను గుర్తించడంలో జాప్యం ఎందుకు?

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



కర్నూలు నంది పత్రిక..... నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్ కార్యదర్శులు, అమినిటీస్, వెలేఫర్ కార్యదర్శులతో కలిసి అక్రమ నిర్మాణాలను గుర్తించుటలో పదేపదే చెప్తున్నప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందితో కలిసి ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలను వెల్లడించగా, వాటిపై చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ నిర?యం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి సచివాలయ పరిధిలో సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, ఇతర కార్యదర్శుల సహాయంతో గుర్తించిన అక్రమ నిర్మాణాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పనులు ఆదేశించడం జరిగిందని, ఇందులో నిర్లక్ష్యం వివరిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెక్‌లిస్ట్ ప్రకారం పత్రాలు ఉన్నాయా? అనే అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అందుకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు వెంటనే నోటీసులు జారీ చేసి, చార్జిషీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) పథకంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విస్త ృత అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్, డీసీపీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అండగా ప్రజాదర్బార్....

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....



రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 3 నంది పత్రిక సామాన్యులకు అండగా ఉండేలా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని, ఎవరైనా వచ్చి తమ సమస్యలపై ఇక్కడ వినతులు సమర్పించవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 132 మంది తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామక ృష?, కె వి సత్యనారాయణరెడ్డి,గుత్తుల రాంబాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 4వతేదీన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరులో పర్యటన



ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 3 : నంది పత్రిక రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఈనెల 4వ తేదీ ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు కొత్తబస్టాండ్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో "ఆటో డ్రైవర్ సేవలో" ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొంటారు.

# జమ్మిచెట్టు పూజతో సమాప్తమైన శరన్నవ రాత్రుల ఉత్సవ వేడుకలు.





బేతంచెర్ల అక్టోబర్ 3 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసినప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలది భక్తుల ఆరాధ్య దైవం ఐన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు మొదలైన నవరాత్రి ఉత్సవములు ఆశ్వయుజ శుద్ధ దశమి వరకు శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారు రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.దశమి రాత్రి దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ మహాలక్ష్మి సమేత మద్దులేటి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు.ఉపకమిషనర్ %ఒ% శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో అర్చక స్వాముల వేద మంత్రచ్ఛరణములతో, జమ్మి చెట్టు పూజా కార్యక్రమంలో స్వామి వారి భక్తి గీతాలు ఆలపిస్తూ కోలాటాల సందడితో,ఆలయ సిబ్బందితో, భక్తులు ఆనంద భరితంగా శరన్నవ రాత్రుల వేడుకలను నిర్వహించారు.గోవింద నామ స్మరణం తో ఎర్రమల కొండలు మారు మ్రోగాయి. భక్తులు శ్రీ స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

# కలుగొట్లలో వైసీపీ నాయకుల పై దాడి







**బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**దాడులు ఇలాగే కొనసాగితే సహించేది లేదన్న మాజీ ఎమ్మెల్యే**

బనగానపల్లె అక్టోబర్ 3 నంది పత్రిక కోయిలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామంలో శుక్రవారం ఉదయం వైసిపి అనుచరులపై అదే గ్రామానికి చెందిన కొందరు కర్రలు, రాడ్డులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు బ్రహ్మం,సుధాకర్ రెడ్డి,గుర్రప్ప,శ్రీను అను మొత్తం ఆరు మంది పై రాడ్లతో,కట్టెలతో దాడి చేసినట్లు బాధితులు వాపోయారు.బాధితులు కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే** కలుగొట్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకులపై జరిగిన దాడిని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధిపత్యం కోసమే టిడిపి అనుచరులు మా అనుచరుల పై దాడులు చేస్తున్నారని నియోజకవర్గం లోని మండలాలు గ్రామాల్లో గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గెలుచుకున్నటువంటి స్థానాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా గ్రామాల్లో ఆధిపత్యంలో ఉన్న, అడ్డువచ్చిన వైసీపీ నాయకులు అనుచరులపై దాడులు చేయడము సహించరానిదన్నారు. ఇది ఇలాగే కొనసాగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సంఘటనపై కోవెలకుంట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైసీపీ నాయకుడి తల్లి మృతి నివాళులార్పించిన మాజీ ఎమ్మెల్యే



బనగానపల్లె అక్టోబర్ 3నందిపత్రిక బనగానపల్లె పట్టణం కరెంట్ ఆఫీస్ కాలనీ లో నివాసం ఉంటున్న యనగండ్ల గ్రామ వైయస్సార్ పార్టీ నాయకుడు బొబ్బల రాజశేఖర్ రెడ్డి తల్లి బొబ్బల రాజమ్మ (వయసు 75 సంవత్సరాలు) అనారోగ్యంతో శుక్రవారం మ ృతి చెందారు. మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి వారి స్వగ ృహానికి వెళ్లి మ ృతదేహానికి నివాళులు అర్పించి రాజశేఖర్ రెడ్డిని పరామర్శించారు. అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి ,జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన డీసీ గోవిందరెడ్డిని ఘనంగా సత్కరించిన పోరుమామిళ్ల నాయకులు



పోరుమామిళ్ల అక్టోబర్ 3 (నంది పత్రిక): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా పోరుమామిళ్ల మండలం నాయకులు కలిసి డీసీ గోవిందరెడ్డిని పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, ఎంపీటీసీ చంద్రాయుడు, పార్టీ నాయకులు జగన్మోహన్ ఆచారి, వెల్డింగ్ బాలుడు, జిల్లా పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి సిద్ధమూర్తి రాజారెడ్డి, యువ నాయకుడు చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాజులపల్లెలో డెంగ్యూ కేసు నమోదు



మహానంది,అక్టోబర్ 03 (నంది పత్రిక):- మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయింది.కొలిమిపేటకు చెందిన హుస్సేన్ భాష కుమారుడు తన్వీర్(5) కు గత నెల సోమవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ బారినపడినట్లు వైద్యులు నిర్ధారించారు.శుక్రవారం నంద్యాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి కొలిమిపేటకు చేరుకుని వివరాలు సేకరించి,దోమలు కుట్టకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు.పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్ పారిశుధ్య పనులు,క్లోరినేషన్ చేయించారు.మండల అధికారులు పారిశుధ్యం మీద చర్యలు తీసుకోకపోవడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయాలని కోరుతున్నారు.

## చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



బనగానపల్లె అక్టోబర్ 3 నందిపత్రిక చౌడేశ్వరీ దేవస్థానం నందవరం లో శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమంలోఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వెలుగోడులో అంగరంగ వైభవంగా అమ్మవారి వసంతోత్సవం





వెలుగోడు, అక్టోబర్ 3 (నంది పత్రిక):వెలుగోడు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఈ ఏడాది దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ముగిశాయి. శరన్నవరాత్రుల అనంతరం శుక్రవారం రోజు అమ్మవారి వసంతోత్సవం మరియు గ్రామోత్సవం లను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జరిగింది. ఇక ముందు రోజు గురువారం పట్టణ భక్తాదులు జమ్మి చెట్టును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుని ఉత్సాహంగా పాల్గొని.శుక్రవారం అమ్మవారి శాలలో లడ్డు సవాల్ నిర్వహించిన అనంతరం అమ్మవారిని విశిష్టంగా అలంకరించి పల్లకిపై ప్రతిష‘ంచి ఊరేగింపు నిర్వహించారు. పట్టణ వీధుల్లో భక్తులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.ఈ గ్రామోత్సవంలో లలిత మహిళా మణి గ్రూప్ కోలాటం ఆడగా, కాంతారా వేషధారణతో వారి న ృత్య ప్రదర్శనలు పురవీధుల గుండా నిర్వహించబడి ప్రజలను అలరించాయి. భక్తులు టెంకాయలు సమర్పించి అమ్మవారిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు లాలం సుధాకర్, లాలం రామక ృష?, బళ్ళానీ వెంకట బాలయ్య, జూటు నాగపుల్లయ్య, చిత్రాల వెంకటరమణయ్య, మాలపాటి వెంకటరమణయ్య, మాలపాటి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, శ్రీరామ్ నాగేశ్వరరావు తదితర ఆర్యవైశ్యులు, మహిళా కమిటీ, యువజన సంఘం సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



## నిత్యాన్నదాన పథకానికి విరాళం



మహానంది,అక్టోబర్ 03 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళం అందజేశారు.శుక్రవారం హైదరాబాద్ వాస్తవ్యులు యలమంచిలి సాంబశివరావు,సుజాత వారి కుమారుడు యలమంచిలి నవీన్,నాగిని దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,500 భక్తితో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి కి అందజేశారు.దాతలను ఈఓ అభినందించి,వేదపండితులు రవిశంకర్ అవధాని వేదమంత్రోచ్చారణ మధ్య బాండుతో పాటు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.అన్నప్రసాదా కార్యక్రమానికి దాతలు విరివిగా ముందుకు రావాలని ఈఓ కోరారు.ఈకార్యక్రమంలో సూపర్డెంట్ నీలకంటేశ్వర రాజు,తదితరులు వున్నారు.

# మహానందిలో ముగిసిన దసరా ఉత్సవాలు...

**ఆకట్టుకున్న నృత్యాలు**



మహానంది,అక్టోబర్ 03 (నంది పత్రిక):- మహానంది క్షేత్రంలో 11 రోజులు పాటు జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం పురా?హుతితో ముగిసాయి. ముందుగా ఆలయంలో వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ, శాంతారాం బట్, హనుమంతు శర్మ,ఎళీలీత్వికులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక దసరా పూజలు నిర్వహించారు.యాగశాల మంటపంలో ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి చేత యాగాలు, హెూమాలు నిర్వహించారు.అనంతరం పురా?హుతి జరిపారు.సాయంకాలం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహానంది సమీపంలోని ఈశ్వర్‌నగర్ కాలనీలో జమ్మి చెట్టు వద్దకు ఉత్సవమూర్తులను మేళతాళాలతో తీసుకొచ్చి గ్రామోత్సవం జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంటేశ్వర రాజు,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకొన్న దసరా వేషధారణలు ....** మహానందిలో జరిగిన విజయదశమి వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన యువకులు దసరా వేషాలు వేశారు.ఆలయం ముందు భాగంలో శక్తి, భద్రకాళి, మహిషాసురమర్దిని అలంకరణలతో న ృత్యాలు నిర్వహించారు.ఈ న ృత్యాలను చూసేందుకు చుట్టు పక్కల గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహానందిలో తెలంగాణ హైకోర్టు జడ్జి పూజలు



మహానంది అక్టోబర్ 03 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ ప్రవీణ్ కుమార్ దంపతులు స్వాగతం పలికారు.శుక్రవారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి,అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం జడ్జి దంపతులను కళ్యాణ మండపంలో వేదపండితులు శాంతారాం బట్ వేదమంత్రోచ్చారణ మధ్య ఈఓ శ్రీనివాస రెడ్డి కండువా కప్పి స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.వీరివెంట సూపర్డెంట్లు నీలకంటేశ్వర రాజు,సుబ్బారెడ్డి,తదితరులు ఉన్నారు.

## లతా మంగేష్కర్ కార్యక్రమాన్ని సంజయ్ దత్ మధ్యలోనే ఆపేసిన వేళ...!

బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ గురించి చాలా మందికి తెలియని ఒక ఆసక్తికరమైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. చిన్నతనంలో ఆయన చేసిన ఒక పని వల్ల దిగ్గజ గాయని స్వర్గీయ లతా మంగేష్కర్ తన పాటను మధ్యలోనే ఆపేశారు. ఈ విషయాన్ని ఒక పాత టీవీ షోలో సంజయ్ తండ్రి, దివంగత నటుడు సునీల్ దత్ స్వయంగా గుర్తుచేసుకున్నారు. ఇప్పుడీ పాత వీడియోలు వైరల్ అవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే, 1971 యుద్ధ సమయంలో సునీల్ దత్, లతా మంగేష్కర్ తదితర కళాకారుల బ ృందం బంగ్లాదేశ్‌లో పర్యటించింది. ఆ సమయంలో చిన్నవాడైన సంజయ్ కూడా వారితో వస్తానని పట్టుబట్టాడు. కళాకారులు మాత్రమే వెళ్తున్నారని, ఏదైనా వాయిద్యం వాయిస్తేనే పర్యటనకు అనుమతి ఉంటుందని సునీల్ దత్ చెప్పగా, తాను బోంగో వాయిస్తానని సంజయ్

## భూ సమస్యలకు రీ సర్వే ద్వారా చెక్

**-తహసీల్దార్ ఉమారాణి**



కొత్తపల్లి - నంది పత్రిక : రైతులకు భూ సమస్యలకు భూరీ సర్వే ద్వారా చెక్ పెట్టనున్నట్లు తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎదురుపాడు. గువ్వలకుంట్ల గ్రామాలలో భూ రీ సర్వే పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ రీ సర్వే ద్వారా రైతులకు చెందిన భూములను కొలతలు వేసి ఆన్లైన్ చేస్తామన్నారు. రోవర్ పరికరం ద్వారా రైతుల భూములు కొలతులు వేయడం వల్ల భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తవన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎదురుపాడు గ్రామానికి చెందిన 4200 ఎకరాలు, గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన 3800 ఎకరాలను రీ సర్వే ద్వారా కొలతలు వేస్తున్నామన్నారు. రైతులు ఈ ప్రక్రియకు సహకరించాలని కో రారు. ఆమె వెంట రీ సర్వే డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఎదురుపాడు సర్పంచు షేక్ నాజియా, వీఆర్వోలు చంద్రశేఖర్, అశోక్, రామసుబ్బయ్య, వీలేజ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్.సి.యం ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులు భర్తీలో రోస్టర్ నిబంధనలు కానీ నోటిఫికేషన్ నిబంధనలు కానీ పాటించకుండా అక్రమ పద్ధతిలో కోట్ల రూపాయల దండుకొని ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి పాల్పడిన ఆర్సిఎం డయాసిస్ డీజీఎం జాన్స్ చిట్టురు పై జిల్లా గత ఆర్జెడి పై

## జిల్లా విద్యాశాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసులతో అరెస్టు చేయాలనీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

### ఈనెల 7వ తేదీన చలో సెక్రటేరియట్ పిలుపు

**కడప బ్యూరో అక్టోబర్ 3 నంది పత్రిక** ఉమ్మడి కడప జిల్లాలోని ఆర్ సి ఎం డయాసిస్కు సంబంధించిన ఎయిడెడ్ పాఠశాలలలో ఎటువంటి నోటిఫికేషన్ పాటించకుండా ఒక్కసారి మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి వివిధ దఫాలుగా నాన్ లోకల్ వారిని ఉపాధ్యాయులుగా నియమించిన సంఘటనలు ఒక్కొక్క పోస్టుకు ప్రస్తుతం పని చేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులతో 35 లక్షల నుండి 13 లక్షల రూపాయలు కాబట్టి దాదాపు 6 కోట్ల 7 లక్షల రూపాయలను వసూలు చేసి అప్పనంగా అక్రమ మార్గంలో వచ్చిన డబ్బులను ఆర్సిఎం డయాసిస్ డిజిఎం జాన్సన్ చిట్టూరి ప్రాంతీయ సంయుక్త పాఠశాలల విద్య శాఖ అధికారి ఆర్జెడి గత డీఈవోలు డిప్యూటీ డిఇఓ అక్రమ సంపాదన పంచుకోవడం జరిగిందని ఎటువంటి నోటిఫికేషన్లు రోస్టర్ విధానము నాన్ లోకాలిటి పాటించకుండా అక్రమ పద్ధతిలో పోస్టులను భర్తీ చేయడం జరిగిందని ప్రస్తుత డీఈవో శంషుద్దీన్ విద్యార్థి సంఘాలు చేసిన ఫిర్యాదులను పరిశీలన చేసి కమిటీలను ఏర్పాటు చేసి ఇందులో చాలా అవకతవకలు జరిగాయని ఈ పోస్టులను రద్దు చేస్తామని నోటిఫికేషన్లో కూడా రద్దు చేస్తామని వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు విద్యార్థి సంఘాలుగా మేము జిల్లా పరిపాలన అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ట్రెజరీ అధికారులకు ఫిర్యాదులు ఫిర్యాదు చేస్తే ఒక చోట ఉద్యోగం చేస్తూ మరొకచోట జీతాలను పొందడం జరుగుతుందని అటువంటి జీతాలను నిలుపుదల చేస్తామని డిఈఓ గారు ఉత్తర్వులు ప్రకారము ప్రతి ఒక్క ట్రెజరీ నందు జీతాలను ఆపుతామని జిల్లా డిటిఓ గారు తెలియజేయడం జరిగింది అలాగే టెట్ క్వాలిఫై లేకున్నా విద్యా అర్హతలు లేకున్నా క్రిస్టియానిటీ కొటాలో చాలామందికి పోస్టులు కేటాయించడం జరిగిందని సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న జాన్సన్ చిట్టూరి అప్పటి డీఈఓ లపై ఆర్ జెడ్ పై చర్యలు తీసుకోవాలని వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఈ నోటిఫికేషన్ రద్దు చేయాలని మూడుసార్లు నాన్ లోకల్ కు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయవలసిన పోస్టును ఒక్క నోటిఫికేషన్తోనే నాన్ లోకల్ చిత్తూరు వారికి పోస్ట్ కేటాయించిన ఘనత డీజీఎం జాన్సన్ చిట్టూరు గారికి దక్కుతుందని ఈ విషయాలపై ఈ నెల ఏడో తేదీన చలో సెక్రటేరియట్ భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి దృష్టికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ గారి దృష్టికి రాష్ట్ర విద్య కమిషనర్ కోన శశిధర్ గారి దృష్టికి రాష్ట్ర డిజిపి గారి దృష్టికి తీసుకెళ్లి ఏదైతే రోస్టర్ పాటించడంలో నోటిఫికేషన్లు పూర్తి చేయడంలో అక్రమాలకు పాల్పడిన కడప జిల్లాకు సంబంధించిన ఆర్ సి యం దయాసిస్ యాజమాన్యంపై అందుకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు కృషి చేయడానికి ముందుకు రావాలని కోరడం జరుగుతుందని అలాగే మరికొన్ని పోస్టులను భర్తీ చేస్తామని తప్పుడు సంకేతాలు ఇస్తున్న జాన్సన్ చిట్టూరి గారిపై దయాసిస్ యాజమాన్యం తగిన చర్యలు తీసుకొని అతన్ని పోలీస్ కస్టడీకి అప్పగించాలని ఈ సందర్భంగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థి యువజన నాయకులు ఓబులేసు కత్తి, జయరాజ్, బందెల ఓబులేష్,బయన్నలు ఒక ప్రకటనగా తెలియజేశారు



# అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై సీఎం చంద్రబాబు అభినందనలు

### సీఎంను కలిసి అవార్డు, ప్రశంసా పత్రం అందించిన మంత్రి సంధ్యారాణి, జీసీసీ ఎండీ



**అమరావతి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 3లి నంది పత్రిక** అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించుకున్న గిరిజన సహకార సంస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. అరకు వ్యాలీకి కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్సఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. శనివారం సీఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి, ఎండీ కల్పన కుమారి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని సీఎం పరిశీలించారు. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా మారిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వఛతే, సువానలతో పాటు... ప్రత్యేక రుచిని కలిగి ఉందన్నారు. ఈ విశిష్టత కారణంగా అరకకు మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని సీఎం చెప్పారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇటీవల జీసీసీ-టాటా కన్స్యూమర్ ప్రొడెక్ట్స్ లిమిటెడ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో దేశంలో తొలిసారిగా ఆర్గానిక్ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి కానుందని మంత్రి సంధ్యారాణి సీఎంకు వివరించారు. నర్శిపట్నం సమీపంలోని మాకవరపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తిగా బీన్ టు కప్ మోడల్ అభివృద్ధి కానుందని... తద్వారా అరకు కాఫీకి మరింత మార్కెట్ వస్తుందని మంత్రి సంధ్యారాణి వివరించారు.

# శ్రీరాముని కాలం నుంచి నేటి తరం వరకు

### అలై బలై కార్యక్రమానికి అర్థం చెప్పిన బ్రహ్మానందం

### అలయ్ బలయ్.. ఆలింగనం చేసుకునే కార్యక్రమమని ప్రముఖ నటుడు బ్రహ్మానందం తెలిపారు. హనుమంతుడిని శ్రీరామ చంద్రుడు ఆలింగనం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు.

### నమ్మకం కుదిరింది: హీరో నాగార్జున




**హైదరాబాద్, చీఫ్ బ్యూరో అక్టోబర్ 3: నంది పత్రిక** దేశంలో కుల, మతం పేరుతో ప్రజలను చీల్చే ప్రయత్నం జరుగుతుందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. వేషం, భాష వేరైనా మనమంతా ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. కులం, మతం పేరుతో దేశాన్ని చీల్చాలనే కుట్రలు సాగవని.. ఆ ప్రయత్నాలు చేసే వారిని హెచ్చరించారు. శుక్రవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అలయ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. విజయ దశమి అందరికీ విజయాలు అందించాలన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

**నమ్మకం కుదిరింది: నాగార్జున** ఈ కార్యక్రమంలో సత్కారం చేయడం తనకు కొత్తగా అనిపించిందని హీరో నాగార్జున అన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలంతా ఒకే వేదికపైకి రావడం తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని చెప్పారు. ఏదైనా ఇష్యూ వస్తే.. సపోర్టుగా నిలబడతారనే నమ్మకం తమకు కుదిరిందని ఆయన స్పష్టం చేశారు.

**శాంతి నశిస్తున్న కాలంలో.. బ్రహ్మానందం** అలయ్ బలయ్.. ఆలింగనం చేసుకునే కార్యక్రమమని ప్రముఖ నటుడు బ్రహ్మానందం పేర్కొన్నారు. హనుమంతుడిని శ్రీరామచంద్రుడు ఆలింగనం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఆనాటి నుంచి అలయ్ బలయ్ ఉందని వివరించారు. శాంతి నశిస్తున్న కాలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమంటూ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయపై ఆయన ప్రశంసలు కురిపించారు.

**వచ్చే ఏడాది రాయలసీమలో.. వీహెచ్** వచ్చే ఏడాది ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాయలసీమలో నిర్వహించాలని వీహెచ్ అభిప్రాయ పడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని.. ఈ బిల్లుకు ఎవరూ అడ్డు పడ వద్దని నేతలకు వీహెచ్ సూచించారు.

**పార్టీలో చేరిన తర్వాత.. ఈటల**మానవ సంబంధాల అల్లికలో దత్తన్న అలయ్ బలయ్ కార్యక్రమం గొప్పదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అభివరి?ంచారు. పార్టీలోకి వచ్చిన తర్వాత దత్తాత్రేయ గొప్పతనం తనకు ఇంకా బాగా తెలిసిందని తెలిపారు.

**దత్తన్నను చూస్తే.. టీపీసీసీ చీఫ్** బండారు దత్తాత్రేయను చూస్తే రాజకీయాలు మర్చిపోతామని టీపీసీసీ చీఫ్ ముకేశ్ కుమార్ అన్నారు. అన్ని పార్టీలకు ఆత్మీయుడు బండారు దత్తాత్రేయ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందరినీ కలిపే వేదిక అలయ్ బలయ్ అని తెలిపారు. ఎన్నికల వరకే పార్టీలు.. ఆ తర్వాత ప్రజలంతా కలిసికట్టుగా ఉండాలని పిలుపు నిచ్చారు.

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..** ప్రజాభిప్రాయం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాధన కోసం అందరం ఐక్యంగా పోరాటం చేశామని గుర్తు చేశారు. బయట కత్తులు దూసుకునే వాళ్ళు... ఇక్కడికి రాగానే అలయ్ బలయ్ చేసుకుంటారని చెప్పారు. ఎన్నికలు అంటేనే పోటీ అని.. ఆ క్రమంలో రాజకీయాలు సర్వ సాధారణమని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఎన్నికల్లో పాల్గొందామని ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలకు ఆయన పిలుపు నిచ్చారు.

**రాజకీయం లేకుండా ఏ కార్యక్రమం లేదు: సీపీఐ నారాయణ** ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం అంటున్నారని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు. రాజకీయం లేకుండా ఏ కార్యక్రమం ఉండదన్నారు. కానీ రాజకీయ ఐక్యత అవసరమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**తమకు అలా తెలుసు.. కవిత** దత్తాత్రేయ అంటే పది మందిని కలుపుకుని వెళ్ళే నాయకుడు ఎమ్మెల్సీ కవిత చెప్పారు. దత్తాత్రేయ దగ్గరకు ప్రజలు వెళ్తే.. అందుకు సంబంధించిన అధికారికి ఫోన్ చేసి ఆ సమస్యను పరిష్కరించాలని చెబుతారని అంతా అంటారన్నారు. దత్తాత్రేయ బీజేపీ నాయకుడిగా తమకు తెలియదని.. ప్రజల మనిషిగా మాత్రమే తమకు తెలుసునని తెలిపారు. అయితే అలయ్ బలయ్ రాజకీయ వేదిక కాదంటూనే పలువురు నేతలు రాజకీయ కామెంట్స్ చేయడం గమనార్హం..

## మిల్లర్ల నుండి నాణ్యమైన గోనే సంచులను సేకరించి రైతులకు అందించేందుకు ఇప్పటి నుండే చర్యలు చేపట్టాలి

### ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు అధికారులు సన్నద్ధం కావాలి.

### జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 3నంది పత్రిక** శుక్రవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ధాన్యం సేకరణ, రీ సర్వే, జిఎస్టి, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, ఇళ్ల స్థలాలు తదితర అంశాల ప్రగతిపై మండలాల వారీగా డిఆర్ఓ, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులు, కమర్షియల్ టాక్స్, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణలో రైతులకు ఎక్కడ ఏ విధమైన ఇబ్బందులు లేకుండా, వివాదాలకు తావు లేకుండా అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్ ఎస్ కె ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలన్నారు. గన్ని బ్యాగుల విషయంలో తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు కేటాయించిన మిల్లుల వద్దకు ఆర్ఎస్కె సిబ్బందిని పంపించి గోనిసంచల నాణ్యతను పరిశీలించి నాణ్యమైన గోనె సంచులను ఇప్పటి నుండే సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలకు సంబంధించి తహసిల్దార్లు పది రోజుల్లో నాణ్యమైనగోనె సంచులను మిల్లర్స్ నుండి తీసుకుని తమ వద్ద అందుబాటులో ఉంచుకోవా లన్నారు. రీ సర్వే లో భాగంగా పేజ్ -1, పేజ్ -2, పేజ్- 3 లలోని రీ సర్వే ప్రగతిని మండలాలు వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామసభలు నిర్వహించి ప్రతి రైతును పిలిచి వారికి అవగాహన కల్పించి ఏ విధమైన సమస్యలు లేకుండా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ కార్యక్రమం అమలులో భాగంగా వీక్ -1, వీక్ -2 లలో నిర్వహించవలసిన కార్యక్రమాలను శనివారం సాయంత్రం లోపల పూర్తి చేసి సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు. అర్హత గల లబ్ధిదారులకు ఇల్లు మంజూరులో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యంతరం లేని పోరంబోకు భూముల్లో నివాసం ఉంటున్న వారి ఇళ్ల పట్టాల మంజూరులో ముందుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి జీవో నెంబర్ 30 నిబంధనల మేరకు పట్టాలు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి నరసాపురం ఆర్డీవో దాసిరాజు, వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లాలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బిజెపి నాయకులు మేడా మురళీధర్ ను నియమించారు

### ఇప్పటికే శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మేన్ క పోతుగుంట రమేష్ నాయుడు ను నియమించింది

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 03. (నంది పత్రిక** ):నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ప్రతిష్టాత్మకంగా పట్టుబట్టడంతో అధిష్టానం శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా మేడా మురళీధర్ ను నియమించారు....నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు గా అభిరుచి మధు బాధ్యతలు చేపట్టిన తర్వాత నంద్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంది అనడానికి ఇదొక నిదర్శనం. ...కూటమి ప్రభుత్వం బిజెపి పార్టీని కలుపుకోకపోయినా జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు చేస్తున్న సేవా కార్యక్రమాలు,పార్టీ ఆదేశాలు తూచా తప్పకుండా సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తుండడంతో బిజెపి పార్టీలో ఉన్న కార్యకర్తల్లో జోష్ పెరిగిపోతుంది....శ్రీశైలం దేవస్థానంలో చైర్మెన్,ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బిజెపి పార్టీకి చెందిన వారిని నియమించడంతో నంద్యాలలో సంబరాలు మొదలయ్యాయి....

—మేడ మురళీధర్ గతంలో కౌన్సిలర్ గా పనిచేశారు....మంచి మనసున్న వ్యక్తి కావడం బిజెపి పార్టీని కొన్నేళ్లుగా నమ్ముకోవడం ఊహించని పదవి రావడం అదృష్టంగా భావిస్తున్నారు....రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ నంద్యాలకు వచ్చిన సమయంలో నంద్యాల జిల్లాలో పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలకు ఊహించని పదవులు వస్తాయని ఆనాడు చెప్పిన మాటా ఈ రోజు నిజమైందని బిజెపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఆనందానికి కా రణం జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు నే అని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ నెల 16 న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం కు వచ్చే లోపు మరెన్ని పదవులు వస్తాయి అని చర్చించుకోవడం విశేషం.ప్రధాని శ్రీశైలంలో వరాల జల్లులకు నంద్యాల జిల్లా తడసిమోపుడవడం ఖాయం. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు శ్రీశైలం అభివృద్ధికి 5 వేల కోట్లతో అభివృద్ధికి నిధులు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.



## శ్రీనగర్ గ్రామంలో కొండచిలువ కలకలం



**మహానంది అక్టోబర్ 03 (నంది పత్రిక):-** మహానంది మండలం శ్రీనగర్ గ్రామంలో కొండచిలువ కలకలం లేపింది.శు క్రవారం రాత్రి శ్రీనగర్ గ్రామానికి చెందిన మల్లికార్జున ఇంటి ఎదురుగా ఉన్న రేకుల షెడ్డులో సుమారు 12 అడుగులకు పైగా కొండచిలువ ప్రత్యక్షమైంది. భయభ్రాంతులకు గురైన వారు మహానంది అయ్యన్న నగర్ కు చెందిన స్నేక్ క్యాచర్ మోహన్ కు సమాచారం అందించగా అతను గ్రామానికి చేరుకుని కొండచిలువను చాకచక్యంగా పట్టుకొని నల్లమల అడవి ప్రాంతంలో వదిలేశారు.

# హైదరాబాద్‌కు తొలి టెస్లా కారు!

### ముంబైలో కొని హైదరాబాద్‌కు లాంగ్ డ్రైవ్ ఎలక్ట్రిక్ వాహనమే అయినా ఇతర రాష్ట్రాలలో కొన్నందుకు 22% పన్ను వేశారన్న యజమాని



హైదరాబాద్‌లో తొలి టెస్లా కారు అడుగుపెట్టింది. కొంపల్లిలోని శ్రీనందక అడ్వాన్స్‌డ్ సర్జరీ సెంటర్‌లో అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపిక్, లేజర్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రవీణ్ కోడూరు దీనిని కొనుగోలు చేశారు. మన దేశంలో రోడ్డెక్కిన 6వ టెస్లా కారు ఇదే కావడం గమనార్హం. ముంబైలో టెస్లా షోరూమ్ ఏర్పాటు చేశాక కారును బుక్ చేసుకున్నానని.. గత నెల 27న మధ్యాహ్నం 3 గంటలకు ముంబైలో కారు డెలివరీ తీసుకున్నానని ప్రవీణ్ కోడూరు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన ఒక కంపెనీవారు కూడా టెస్లా కారును బుక్ చేసుకున్నా.. తొలుత డెలివరీ తీసుకున్నది తానేనని తానేనని తెలిపారు. ముంబై నుంచి ఆ కారు నడుపుకొంటూ బయలుదేరామని, పుణెలో ఒకసారి, షోలాపూర్‌లో మరోమారు ఆగి చార్జింగ్ చేసుకున్నామని.. 770 కిలోమీటర్లు వచ్చామని వివరించారు. అయితే తెలంగాణలో వాహన పన్ను గురించి తెలిసి షాక్ అయ్యానని చెప్పారు. ఈ మోడల్ వై టెస్లా కారు రూ.63 లక్షలకే రావాలని, కానీ తెలంగాణలో పన్నులతో ఖర్చు పెరిగిందన్నారు. విద్యుత్ వాహనాలపై తెలంగాణలో పన్ను లేకున్నా.. ఇతర రాష్ట్రాలలో కొనుగోలు చేసినదన్న కారణంతో 22శాతం పన్ను వసూలు చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఫ్లిప్‌కార్ట్ లో ఈ అర్ధరాత్రి నుంచి మరో జాతర

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్, ఇటీవల ముగిసిన 'బిగ్ బిలియన్ డేస్' సేల్‌కు కొనసాగింపుగా మరో భారీ ఆఫర్ల పండుగకు తెరలేపింది. పండుగ సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని 'బిగ్ ఫెస్టివ్ ధమాకా సేల్ 2025' పేరుతో సరికొత్త సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్ ఈ రోజు (అక్టోబర్ 3) అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 8 వరకు కొనసాగనున్న ఈ సేల్‌లో, బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా అందుబాటులో ఉంచిన దాదాపు అన్ని ఆఫర్లను మళ్లీ అందిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ముఖ్యంగా ఆ సేల్‌ను సద్వినియోగం చేసుకోలేకపోయిన వినియోగదారులకు ఇది మరో సువరా?వకాశం అని చెప్పవచ్చు. స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తుల వరకు అన్నింటిపైనా ఆకర్షణీయమైన డిస్కౌంట్లు లభించనున్నాయి.

ఈ సేల్‌లో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోళ్లు చేసేవారికి 10 శాతం తక్షణ తగ్గింపు లభిస్తుంది. గరిష్టంగా ?1,500 వరకు ఈ ఆఫర్‌ను పొందవచ్చు. దీంతో పాటు, పాత వస్తువులను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా అదనపు బోనస్, ఖరీదైన వస్తువులపై 3 నుంచి 24 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌లపై భారీ ఆఫర్లు ప్రకటించారు. ఐఫోన్ 16 సిరీస్ ఫోన్లను బ్యాంకు ఆఫర్లతో కలిపి ?60,000 కంటే తక్కువ ధరకే కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. వీటితో పాటు సాంసంగ్ గెలాక్సీ %ూ%24 (స్నాప్‌డ్రాగన్ వెర్షన్), మోటోరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్ వంటి మోడళ్లపై

కూడా ప్రత్యేకమైన డిస్కౌంట్లు ఉన్నాయి. ఇక టీవీలు, రిఫ్రిజిరేటర్ల వంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలపై 40 నుంచి 70 శాతం వరకు, ఫ్యాషన్ ఉత్పత్తులపై 50 శాతం వరకు తగ్గింపులు అందుబాటులో ఉంటాయి.

# ప్రశాంతం.. దిగ్విజయం

**ముగిసిన బ్రహ్మోత్సవాలు** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగియడంతో టీటీడీ పాలకమండలి, అధికార యంత్రాంగం ఆనందంగా ఉన్నాయి. విజయవంతం చేశారంటూ ఏకంగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేయడం విశేషం. ఈ విజయం వెనుక మూడు నెలల ముందస్తు క ృషి ఉంది. బ్రహ్మోత్సవాల ముందు బదిలీ అయిన ఈవో శ్యామలరావు, తండ్రి కన్నుమూయడంతో హాజరుకాలేకపోయిన అదనపు ఈవో వెంకయ్యచౌదరిల పాత్ర చాలా ఉంది. ప్రస్తు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ కు అయిదు బ్రహ్మోత్సవాలను నిర్వహించిన అనుభం ఉండడం, ముఖ్య అధికారులందరికీ గత బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగం అయిన అనుభవం ఉండడం ఈసారి చిన్న అవాంతరం కూడా లేకుండా విజయవంతం కావడానికి కారణమయ్యాయి. ముఖ్యంగా ఈసారి రాజకీయ హడావుడి లేకపోవడం ప్రత్యేకం. ఆ శ్రీనివాసుడే వెనుక ఉండి నడిపించాడని అందరూ ఆనందంగా ఉన్నారు.

**తోపులాటల్లేని గరుడోత్సవం** బ్రహ్మోత్సవాల్లో పాలకమండలీ, అధికారులూ అత్యంత టెన్షన్‌గా ఉండేది గరుడోత్సవం రోజు. లక్షల మంది జనం ముందే కొండమీదకు చేరుకుంటారు. వీరిలో స్థానికుల సంఖ్య గణనీయంగా ఉంటుంది. వీరికి నీరు, ఆహారం, మరుగుదొడ్ల సౌకర్యం వంటివి లోటు లేకుండా కల్పించాలి. గ్యాలరీల్లోకి ప్రవేశించే సమయంలో తోపులాటలకు అవకాశం ఉంటుంది. 2024లో ముందస్తు ప్రణాళికతో తోపులాటరహిత గరుడోత్సవం రాఘవేంద్రస్వామి మఠానికి సమీపంలో ఏర్పాటు చేసిన అదనపు క్యూలైన్ల ప్రవేశంలో తీవ్రస్థాయిలో తోపులాటలు, తొక్కిసలాటలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది టీటీడీ పక్కా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించింది. గ్యాలరీల్లో 2 లక్షల మంది, అదనపు క్యూలైన్లు, రీఫిల్లింగ్ ద్వారా మరో 40 వేల నుంచి 45 వేల మందికి మాత్రమే అవకాశం ఉంటుంది. శ్రీవారి మూలవిరాట్టు దర్శనానికి మరో 50 వేల మందికి అవకాశం ఉంటుంది. ఇలా 3 లక్షల మందికంటే తిరుమలకు అధికంగా వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అంచనా వేశారు. 28న జరిగిన గరుడవాహనానికి కౌడ్ మెనెజ్మెంట్ సిస్టమ్‌ను అమలుచేసి సక్సెస్ అయ్యారు. తిరుమలకు దాదాపు 3 లక్షల మంది భక్తులు చేరిపోయారని నిర్థారించుకున్న తర్వాత ఆరోజు మధ్యాహ్నాం 12 గంటల నుంచి ఆర్టీసీ బస్సులు మనిహా మరే ఇతర వాహనం తిరుమలకు రాకుండా చర్యలు తీసుకున్నారు. కార్లను అలిపిరి వద్దే ఆపేసీ, బస్సులు ఏర్పాటు చేశారు. బస్సుల సంఖ్యను కూడా తగ్గించి నెమ్మదిగా వచ్చేలా ప్లాన్ చేశారు. దీంతో పోటెత్తి పరుగులు తీసే అవసరం కనిపించలేదు. ఫలితంగా తోపులాటరహిత గరుడోత్సవాన్ని నిర్వహించగలిగారు.



**అనుభవమే పాఠాలుగా..** గత అనుభవాల నిర్వహణలో అనుభవం ఉన్న అధికారుల ప్రణాళికాబద్ధ క ృషి.. ఈఏడాది బ్రహ్మోత్సవాల దిగ్విజయం వెనుక కనిపిస్తోంది. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ గతంతో ఐదు బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. అలాగే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కూడా గత బ్రహ్మోత్సవంలో లోటుపాట్లను గమనించిన అధికారే. ఇక, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీక ృష?, ఎస్పీ సుబ్బరాయుడు పాత వారే కావడంతో గతకాలపు లోటుపాట్లను సమీక్షించుకుని ఈసారి వాటన్నింటికీ చెక్ పెట్టగలిగారు. టీటీడీలో గతంలో పనిచేసిన అధికారులు, కీలక బాధ్యతలు నిర్వహించిన సిబ్బంది, కొందరు భక్తులు, మీడియా నుంచి ముందస్తుగా సేకరించిన సమాచారంతో సమర్థవంతమైన ఏర్పాట్లు చేసి సక్సెస్ అయ్యారు. భక్తుల నుంచి ఆకలి అనే మాట వినిపించకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, మజ్జిగ అందజేసి శభాష్ అనిపించుకున్నారు.

**ఆ ఇద్దరి క ృషి..** ఈఏడాది బ్రహ్మోత్సవాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలనే లక్ష్యంతో అదనపు ఈవో వెంకయ్య చౌదరి మూడునెలలుగా విశేషంగా క ృషి చేశారు. అన్ని విభాగాలతో దఫాల వారీగా సమీక్షలు నిర్వహించి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాలు ప్రారంభానికి ముందురోజు వరకు సూక్ష్మస్థాయిలో ఏర్పాట్లపై చర్చించారు. దురద ృష్టవశాత్తు ధ్వజారోహణం రోజే ఆయన తండ్రి చలమయ్య కన్నుమూయడంతో బ్రహ్మోత్సవాలకు దూరంకావాల్సి వచ్చింది. ఈ సమీక్షల్లో, ఏర్పాట్లలో బ్రహ్మోత్సవాల ముందు బదిలీపై వెళ్లిన ఈవో శ్యామలరావు పాత్ర కూడా చాలానే ఉంది.

**వీఐపీల హడావుడి లేదు** సాధారణంగా బ్రహ్మోత్సవాల్లో రాజకీయ నాయకుల హడావుడి చాలానే ఉంటుంది. వారి బంధువులు, మిత్రులు, అనుచరులు చేసే హంగామా సాధారణ భక్తులకు ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు వారిని వారించలేక సతమతం అవుతూ ఉంటారు. ఈ ఏడాది మాత్రం వీఐపీల హడావుడి పెద్దగా కనిపించలేదు. హైకోర్టు న్యాయమూర్తులు, ఓ రాష్ట్ర మంత్రి మినహా మిగిలివారెవ్వరు వాహనాల ముందు లేకపోవడంతో వాహనసేవలు ప్రశాంతంగా జరిగాయి.

**పెరిగిన ఆర్టీసీ సేవలు** 2023 బ్రహ్మోత్సవాల్లో (ఎనిమిది రోజుల్లో) 5.5 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, గతేడాది 6 లక్షల మందికి దర్శనం లభించింది. కాగా, ఈఏడాది ఎనిమిదిరోజుల్లో 5.80 లక్షల మంది దర్శించుకున్నారు. ఇక హుండీ ఆదాయం 2023లో రూ.24 కోట్లు, 2024లో రూ.26 కోట్లు లభించగా ఈఏడాది రూ.25.12 కోట్లు లభించింది. ఇక ఆర్టీసీ సేవలు ఈ ఏడాది రికార్డు స ృష్టించాయి. గతేడాది గరుడసేవ రోజున 1.86 లక్షల మంది తిరుమల-తిరుపతి మ?ధ్య ప్రయాణించగా, ఈ ఏడాది రికార్డుస్థాయిలో 2.16 లక్షల మంది ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నారు.

**కళల పండుగ.. కనుల నిండుగ** ఈసారి బ్రహ్మోత్సవాల్లో సాంస్క ృతిక ప్రదర్శనలు భక్తులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈశాన్య రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలు దక్షిణాదికి ఈ బ్రహ్మోత్సవాలు పరిచయం చేశాయి. గతేడాది 18 రాష్ట్రాల నుంచి 6,884 మంది కళాకారులు ప్రదర్శనలు ఇవ్వగా, ఈ ఏడాది అత్య?ధికంగా 28 రాష్ట్రా నుంచి 6,060 మంది కళాకారులు వాహనాల ముందు ప్రదర్శనలిచ్చారు.

**ఫల, పుష్ప ప్రదర్శనలో కొరవడిన కొత్తదనం** కల్యాణవేదికలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన శాలకు భక్తులు భారీ సంఖ్యలోనే హాజరయ్యారు. అయితే కొత్తదనం కొరవడిందనే వ్యాఖ్యలు వినిపించాయి. నాలుగైదేళ్లుగా చేసిన అలంకరణలకు దగ్గరగానే ఈ ఏడాది కూడా ఉన్నాయి. శ్రీక ృష?లీలల చిత్రాలు కొంత ఆకట్టుకున్నాయి. ప్రతి ఏడాదీ స్థానిక చిత్రకారులతో ఏదో ఒక అంశం మీద చిత్రాలు వేయించి ప్రదర్శనలో ఉంచితే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

# స్వచ్ఛత... కుప్పం మున్సిపాలిటీ!

## చెత్త రహితంగా కనిపిస్తున్న కుప్పం మున్సిపాలిటీ డంపింగ్ యార్డు



కుప్పం పురపాలక సంఘం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిషా'త్మకమైన స్వఛా'రేధ్ర అవార్డుకు ఎంపికైంది. మున్సిపల్ కమిషనర్ అవిరామ క ృషి, సిబ్బంది తోడ్పాటు ఇందుకు కారణమైంది. మరో ఆరు నెలల్లో జీరో వేస్ట్ మున్సిపాలిటీగా తయారు చేయాలన్న లక్ష్యంతో అధికార, పాలక యంత్రాంగం ముందుకు సాగుతోంది. అమరావతిలో ఈనెల 6వ తేదీన జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా స్వఛా'రేధ్ర అవార్డును అందుకోనున్న నేపథ్యంలో ఈ అవార్డు వెనుక ఉన్న క ృషిని గురించి తెలుసుకుందాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలోని కుప్పం పురపాలక సంఘానికి ప్రత్యేక స్థానముంది. వేల కోట్ల రూపాయలతో ఇక్కడ అభివ ృద్ధి పనులు ఊపందుకుంటున్నాయి. మోడల్ మున్సిపాలిటీగా తయారు చేసే క్రమంలో ఎన్నో ప్రయోగాత్మక పథకాలు అమలవుతున్నాయి. ఎంత అభివ ృద్ధి చెందినా చెత్త కుప్పలు, పూడిక తీయని మురుగు కాలువలతో మున్సిపాలిటీ కంపు కొడుతుంటే చేసిన శ్రమ నిషా'లేమైనట్లే. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు నిరంతరం శ్రమిస్తున్నారు. జూన్ 24, 2024న ఆయన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. అప్పటినుంచి రోజుకు 18 గంటలపాటు నిర్విరామంగా శ్రమిస్తున్నారు. ఆయన శ్రమ ఫలితంగా సిబ్బంది సహాయ సహకారాలతో ఇప్పటికే స్వఛ' కుప్పం మార్గంలో ఎన్నో విజయాలు సాధించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 13 వేల గేట్లలో (ఇళ్లు), 15 వేల కుటుంబాలు నివశిస్తున్నాయి. వీటినుంచి రోజూ 20 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అద్దె ట్రాక్టర్లకు మంగళం పలికిన అధికారులు, మున్సిపాలిటీకి ఉన్న 5 సొంత ట్రాక్టర్లతోపాటు 20 ఎలక్ట్రిక్ ఆటోలను చెత్త తొలగింపునకు వినియోగిస్తున్నారు. ఇవిగాక రూ.80 లక్షల వ్యయంతో ఇటీవల ఒక కాంపాక్ట్ వాహనాన్ని కొనుగోలు చేశారు. 10 టన్నుల సామర్థ్యం గల గ్యాస్‌తో నడిచే ఈ వాహనాన్ని కుప్పం పట్టణంలోని పాత డంపింగ్ యార్డు అయిన శ్మశానం ప్రాంతంలో నిలిపి ఉంచుతున్నారు. ట్రాక్టర్లు, ఆటోలతో సేకరిస్తున్న చెత్తను ఈ వాహనంలో నింపుతారు. పూర్తిగా నిండిన తర్వాత కాంపాక్ట్ వాహనం బయలుదేరి మోడల్ కాలనీ సమీపంలోని డంపింగ్ యార్డుకు చెత్తను తరలిస్తుంది. దీంతో చెత్త సేకరణలో సమయం ఆదా అవుతుంది. తడిచెత్తను, పొడి చెత్తను కుటుంబాల స్థాయిలోనే వేరు చేయాలన్న నినాదం విస్త ృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇలా ఎప్పటికప్పుడు తడిపొడి చెత్తలు క్షేత్ర స్థాయిలోనే వేరు అయి రావడంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ సులభతరమవుతోంది. ఇటీవలే డంపింగ్ యార్డులోని చెత్త మొత్తాన్ని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రక్రియతో ఎరువుగా మార్చి విక్రయించారు. అలాగే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించారు. రోజువారీ వస్తున్న చెత్తను వేర్వేరుగా కట్టలు కట్టి ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్నారు. ఇలా కట్టిన కట్టల నుంచి మన్నులాంటి తడిచెత్త అక్కడే రాలిపోగా ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు మిగిలిపోతున్నాయి. దీన్ని ఎప్పటికప్పుడు ఫ్యాక్టరీలకు తరలించేస్తున్నారు. మిగిలిన ఇతర చెత్తను ఎరువుగా మార్చి విక్రయిస్తున్నారు. దీంతో డంపింగ్ యార్డు ఎప్పుడు చూసినా పరిశుభ్రంగా కనిపిస్తోంది. అంతేకాదు.. మున్సిపాలిటీ పరిధిలో ఉదయం, రాత్రి రెండు వేళల్లో చెత్త తొలగిస్తున్నారు. మురుగు కాలువలను ప్రొక్లయినర్లు పెట్టి మరీ శుభ్రం చేస్తున్నారు. ఇందువల్ల చెత్త రహితమైన వీధులు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి.

**చెత్తనుంచి సంపద స ృష్టికి పథకం** చెత్తను తొలగించి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడమే కాదు, ఆ తొలగించిన చెత్తనుంచి సంపద స ృష్టి కోసం పథకాలను రచిస్తున్నారు. పూల మార్కెట్‌లో ఎక్కువగా ఉత్పత్తి అయ్యే పూల వ్యర్థాలను వీధుల్లో పడేయకుండా దాని నుంచి సుగంధ ధూపం, అగబత్తులు తయారు చేసే ప్లాంటును కేవలం రూ.5 లక్షల వ్యయంతో స్థాపించడానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ ప్లాంటు నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించనున్నారు. అలాగే రెసిడెన్షియల్ మెడికల్ వేస్ట్‌ను పర్యావరణానికి హాని లేకుండా కాల్చి బూడిదగా మార్చే ప్లాంటును సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడానికి పథకం రచిస్తున్నారు. కూరగాయల వ్యర్థాల నుంచి ఎరువుల తయారీ ప్లాంటు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. లోటు బడ్జెట్టులో ఉన్న ప్రభుత్వంపై భారం వేయకుండా చెత్తనుంచి సంపద స ృష్టించే ఇటువంటి ప్లాంటులను మున్సిపల్ నిధులతోనే నిర్మించడానికి ప్రణాళిక చేస్తున్నారు. దీంతో కంపోస్టు యార్డుకు చేరే చెత్త పరిమాణం తగ్గిపోవడమే కాకుండా మున్సిపాలిటీకి ఆదాయం లభిస్తుంది.

**సీఎం ఆశయానికి అనుగుణంగా** స్వచ్ఛత, పరిశుభ్రత, పచ్చదనంతో స్థానిక సంస్థలు స్వఛా'రేధ్ర రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయంతోనే నేను పనిచేసుకుంటూ వెళ్తున్నాను. మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్ల సహకారంతో నేను, సిబ్బంది రోజుకు 18 గంటలు చేస్తున్న క ృషి, స్వఛా'రేధ్ర అవార్డుకు కుప్పం మున్సిపాలిటీ ఎంపిక కావడం సంతోషంగా ఉంది. ముఖ్యంగా మహిళలు స్వఛ'కుప్పం నిర్మాణంలో ఎంతో సహకరిస్తున్నారు. వారికి నా ధన్యవాదాలు. అలాగే ఇళ్ల స్థాయిలోనే తడి పొడి చెత్తను వేరు చేసి అందిస్తే జీరో వేస్ట్ మున్సిపాలిటీగా తయారు చేయడానికి సహకరించిన వారవుతారు. రాబోయే ఆరు నెలల్లో జీరో వేస్ట్ మున్సిపాలిటీని తయారు చేసే లక్ష్యంతో నేను, సిబ్బంది పనిచేస్తున్నాం. ఇందుకు ప్రజలందరూ సహకరిస్తారని నమ్ముతున్నాను.

# తిరుపతికి 'ఉగ్ర' బెదిరింపులు

**తిరుపతిలో తనిఖీలు చేస్తున్న అధికారులు**

**పుణ్యక్షేత్రాల్లో ముమ్మరంగా తనిఖీలు**

**ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని తేల్చిన బీడీ టీమ్‌లు**

ఐఎసఐ, ఎల్‌టీటీఈ పేలుళ్లకు కుట్రపన్నాయి ఉగ్రవాదుల పేరిట తిరుపతికి బెదిరింపులు వచ్చాయి. 'పుణ్యక్షేత్రమైన తిరుపతిలో పాకిస్టాన్ ఐఎసఐ, ఎల్టీటీఈ పేలుళ్లకు కుట్ర పన్నాయి. నాలుగు చోట్ల 'ఆర్డీఎక్స్ ఐఈడీ' పేలుడు పదార్థాలు త్వరలో పేలనున్నాయి. శుక్రవారం ఈ పేలుళ్లు జరగనున్నాయి' అంటూ శబరీశన్ వేదమూర్తి పేరిట టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. తమిళనాడులోని ప్రముఖులకూ బాంబు బెదిరింపులు రావడంతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో రిజర్వు, పారా మిలటరీ, ఏపీఎస్పీ, ఎస్పీఎఫ్, ఎస్టీఎఫతో పాటు తిరుమల విజిలెన్సు అధికారులూ రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి నాలుగు బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితో పాటు తిరుమలను దాదాపు ఆరు గంటల పాటు జల్లెడ పట్టారు. అన్ని ప్రాంతాల్లోను, ప్రతి లగేజీ వస్తువులు, బ్యాగ్‌లు క్షుణంగా తనిఖీలు చేశారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్ సీఐ నేత ృత్వంలో ఏఎసఐ రమేష్, సిబ్బంది చాంద్‌భాషా, సిబ్బంది కలసి తిరుమల, తిరుపతిలో గాలించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ప్రమాదకర వస్తువులు లేవని తేల్చారు. ఇదంతా ఉత్తుత్తి బెదిరింపుగా భావించారు. అ అయినప్పటికీ భద్రతా చర్యలను కొనసాగించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండు, శ్రీనివాసం, విషు? నివాసం, కపిలతీర్థం, గోవిందరాజుల స్వామి గుడి, తిరుమలలోని మాడవీధులు, లడ్డూ కౌంటర్లు, తిరుచానూరు పద్మావతి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయం.. ఇలా అన్ని పుణ్యక్షేత్రాల్లో తనిఖీలు చేపట్టారు. సీఎం పర్యటన నేపథ్యంలో అగ్రికల్చర్ కళాశాల హెలిపాడ్‌తో పాటు నారావారిపల్లెలోనూ బాంబు, డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు ముమ్మరం చేశారు.



**ఊహాగానాలు నమ్మొద్దు: ఎస్పీ** 'ఈ మెయిల్స్ సమాచారంపై కేసు నమోదు చేసి, చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దు. అపోహలు, ఊహాగానాలను నమ్మకండి' అని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

# గ్యాంగ్ రేప్ నిందితులకు రిమాండు



**నిందితులను రోడ్డుపై నడిపిస్తున్న పోలీసులు**

జిల్లా కేంద్రం చిత్తూరులో బాలికపై గ్యాంగ్‌రేప్ చేసిన ముగ్గురు నిందితులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. మీడియా సమావేశం పూర్తయ్యాక జిల్లా పోలీసు కార్యాలయం నుంచి అర కిలోమీటరు దూరంలో ఉన్న కోర్టు వరకు నిందితులను నడిపించుకుంటూ తీసుకెళ్లారు. అంతకుముందు డీపీవో కార్యాలయంలో సీఐలు నిత్యబాబు, మహేశ్వర, శ్రీధర్‌నాయుడితో కలిసి చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ మీడియాకు వివరాలను తెలియజేశారు. గత నెల 25వ తేదీన చిత్తూరు నగరం మురకంబట్టు సమీపంలో ఉన్న నీవా నగరవనం పార్కులో ఉండిన ఓ ప్రేమజంటలోని బాలికపై ముగ్గురు అత్యాచారం చేసి, వారి వద్ద నుంచి విలువైన వస్తువులను తీసుకెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యువకుడు ఇచ్చిన ఫిర్యాదుతో గత నెల 29వ తేదీన తాలూకా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజు బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలంతో వివిధ సెక్షన్ల కింద అత్యాచారం కేసుగా నమోదు చేశారు. ఎస్పీ తుషార్ ఆదేశాలతో మూడు బ ృందాలు నిందితుల కోసం గాలింపు చేపట్టాయి. శుక్రవారం పోలీసులకు అందిన సమాచారం మేరకు చిత్తూరు నగర పరిధిలోని చెన్నమ్మగుడిపల్లె రహదారి వద్ద వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ట్రాక్ వద్ద మురకంబట్టు జీకే నగర్‌కు చెందిన మహేష్(21), మురకంబట్టు అగ్రహారానికి చెందిన కిశోర్(31), మంగసముద్రానికి చెందిన హేమంత్(27)లను పోలీసులు అరెస్టు చేశారు. వాంగ్మూలాన్ని రికార్డు చేశాక వారి వద్ద సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కాగా, నిందితుల్లో ఒకరైన మహేష్.. ఈవ్‌టీజింగ్ కేసులో ఇదివరకే నిందితుడిగా ఉన్నాడు. కిశోర్ 2022లో నగరరంలోని ఓ వైన్‌షాపులో పనిచేస్తూ అక్కడి మద్యాన్ని బ్లాక్‌లో విక్రయించాడని కేసు నమోదైంది. కాలక్షేపం కోసం పార్కులకు వచ్చే ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకుని వారు కలిసున్న ద ృశ్యాలను వీడియోలు తీసి బెదిరించడం.. వారి వద్ద ఉన్న నగదు, బంగారాన్ని లాక్కోవడం.. అత్యాచారం చేయడం.. వీరి ప్రవ ృత్తిగా పోలీసుల విచారణలో వెల్లడైంది.

**బేడీలు వేసి.. రోడ్డుపై నడిపించి..** ముగ్గురు నిందితులకు పోలీసులు సరికొత్త శిక్ష విధించారు. మీడియా సమావేశమయ్యాక వారిని డీపీవో కార్యాలయం నుంచి అర కిలో మీటరు దూరంలో ఉన్న కోర్డు వరకు బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. రోడ్డు పొడవునా పెద్ద సంఖ్యలో ప్రజలు వారు చేసి అఘాయిత్యం తలచుకుని అసహ్యించుకున్నారు. అనంతరం కోర్డులో హాజరుపరిచారు. ముగ్గురు నిందితుల్ని పోక్సో కోర్టు జడ్జి శంకరరావు ఈ నెల 16వ తేదీవరకు రిమాండ్ విధించారు.

**పార్కుల వద్ద పటిష‘ బందోబస్తు:డీఎస్పీ** పార్కుల వద్ద దొంగతనాలు, అత్యాచారాలు జరిగిన నేపథ్యంలో ఇకపై నగరంలోని అన్నిపార్కుల వద్ద పటిష‘ బందోబస్తు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ సాయినాథ్ చెప్పారు. 'చిత్తూరు మున్సిపాలిటీ, అటవీశాఖల అధికారులతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అన్ని పార్కుల వద్ద సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు చేపడతాం. పిల్లల పట్ల తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కూడా ద ృష్టి పెట్టాలి. ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం' అని వివరించారు.

# స్వచ్ఛ అవార్డుల పంట

**స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రకటనకు ముందు గాంధీ చిత్రపటానికి కలెక్టర్ నివాళి**

**రాష్ట్రస్థాయిలో ఆరు.. జిల్లాస్థాయిలో 48**

**ప్రజల్లోనూ స్వచ్ఛతపై బాధ్యత పెరగాలన్న కలెక్టర్**



స్వచ్ఛాంధ్రలో చిత్తూరు జిల్లా మరో ముందడుగు వేసిందని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన స్వఛా'రేధ్ర అవార్డుల్లో జిల్లా మంచి స్థానాన్ని కైవసం చేసుకుంది.మొత్తం 16 విభాగాల్లో రాష్ట్రస్థాయిలో ఆరు అవార్డులను కైవసం చేసుకోగా, జిల్లాస్థాయిలో 48 అవార్డులను గెలుచుకుంది. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ సుమిత్ కుమార్ మీడియాకు అవార్డుల వివరాలు వెల్లడించారు.అధికారులే కాకుండా శానిటరీ వారియర్స్, గ్రీన్ అంబాసిడర్స్ సైతం బాధ్యతగా పనిచేయడం వల్లే ఇన్ని స్వఛ'తే అవార్డులు వచ్చాయన్నారు.అయితే గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సేవలు మరింత మెరుగుపడాలన్న ఆయన ప్రజలంతా కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ లాంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీల్లో వేసి శానిటరీ వారియర్స్‌కు సహకరించాలన్నారు. చాలా చోట్ల సిబ్బంది కొరత, వయస్సు పైబడిన వారు శానిటరీ వారియర్స్‌గా ఉన్న కారణంగా గ్రామ, మున్సిపాలిటీ సరిహద్దు ప్రాంతాల్లో చెత్త సేకరణ కొంత ఆలస్యమవుతోందన్నారు.కూడళ్లలో పాడైన చెత్త కుండీలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, శానిటరీ వారియర్స్ కొరతను ప్రభుత్వం ద ృష్టికి తీసుకుపోయినట్లు చెప్పారు.సోమవారం రాష్ట్రస్థాయి అవార్డులను ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో అందజేస్తారని,అదేరోజున జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కేటగిరి అవార్డులు అందిస్తామని చెప్పారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com